

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 22 మే 2025 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

# తెలంగాణలో ఎన్డీఏ




**బీజేపీతో టీడీపీ, బీఆర్ఎస్ దోస్తీ..!!**

**ఆ రెండు పార్టీలు ఒకటేనంటూ కొంత కాలంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం**

**ఎన్డీఏ విస్తరణ పైన బీజేపీ.. టీడీపీ నేతలు స్పందించ లేదు**

**టీడీపీ మాత్రం తిరిగి తెలంగాణలో బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తోంది.**

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. రేవంత్ ప్రభుత్వం పైన బీజేపీ, గులాబీ పార్టీలు కొత్త వ్యూహాలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఆ రెండు పార్టీలు ఒకటేనంటూ కొంత కాలంగా కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. తాజాగా కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసుల వెనుక బీజేపీ - కాంగ్రెస్ ఉన్నాయని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. అయితే, తాజాగా మరో సంచలన సమీకరణ తెలంగాణ రాజకీయాల్లో తెర మీదకు వచ్చింది. ఇప్పుడు అదే రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారుతోంది. ఏపీలో టీడీపీ, జనసేనతో జత కట్టిన బీజేపీ ఎన్డీఏ కూటమిగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ లోనూ ఎన్డీఏ విస్తరణ దిశగా బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నట్లుగా కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఎన్డీఏ విస్తరణ పైన బీజేపీ.. టీడీపీ నేతలు స్పందించ లేదు. టీడీపీ మాత్రం తిరిగి తెలంగాణలో బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇక, ఇదే సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత.. ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేసారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్ధం అవుతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారాయి. ఈ మూడు పార్టీలు కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని మల్లు రవి ధీమా వ్యక్తం చేసారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులకు తమకు సంబంధం లేదని మల్లు రవి స్పష్టం చేసారు. కేసీఆర్ రాజ్యాంగానికి అతీతుడు కాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలని సూచించారు. గతంలో పలువురు ముఖ్యమంత్రులు కేసులు వస్తే ఎదుర్కొన్నారని.. జైలుకు వెళ్లారని గుర్తు చేసారు. విద్యుత్ కమిషన్ విషయంలో కేసీఆర్ తప్పు చేసారని.. ఇప్పుడు కాళేశ్వరం విచారణకు సహకరించాలని రవి పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని. ప్రజా మద్దతు ఉన్న ప్రభుత్వాన్ని ఏం చేయలేరని వ్యాఖ్యానించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రభుత్వం కొనసాగటం తో పాటుగా తిరిగి అధికారంలోకి వస్తుందని రవి ధీమా వ్యక్తం చేసారు.

### కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే

## కేసీఆర్‌కు నోటీసులు



- నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం
- చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉంది
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

నల్గొండ

నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. చట్టాలు, న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్, భాజపా ఉమ్మడి నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆరోపించారు. ప్రజా సమస్యలు గాలికొదిలి ఇలాంటి పనులు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని - మిగతా3లో



## తెలంగాణలో భా వర్షం

- ఈదురు గాలులతో వర్షం
- హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం
- తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు
- బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

### దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు

# రాజీవ్‌గాంధీ



- ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారు
- 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారు.
- దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు
- కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు
- మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం

హైదరాబాద్

ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు. "పహల్గాం ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు - మిగతా3లో



## సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నాం

- ప్రధాని నరేంద్ర మోదీ
- సంఘటనా స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి
- ఆపరేషన్‌లో చాలా మంది మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారని అంచనా.
- మావోయిజం ముప్పును తొలగించేందుకు, ప్రజలకు శాంతియుత, ప్రగతిశీల జీవితాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం

- కేంద్రం కీలక ఆవిష్కరణ
- మొబైల్ ఆర్థిక మోసాల కట్టడికి కేంద్రం చర్యలు
- 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) ఆవిష్కరణ
- ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే వంటి సంస్థలకు డిఐపి హెచ్చరికలు
- అనుమానిత నంబర్లకు రిస్క్ ఆధారిత వర్గీకరణ

# సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నాం

ఛత్తీస్‌గఢ్ నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేశవరావు సహా 27 మంది నక్సల్స్‌ని భద్రతా బలగాలు హతమార్చాయి. సంఘటనా స్థలం నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్‌లో చాలా మంది మావోయిస్టులు తీవ్రంగా గాయపడ్డారని అంచనా. ఎన్‌కౌంటర్‌లో డీఆర్‌జీ జవాన్ అమరుడయ్యాడు. ఈ ఆపరేషన్‌లో మరికొందరు జవాన్లు గాయపడ్డారు. ప్రస్తుతం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఇక కీలక నేత సహా 27 మావోయిస్టులను మట్టుబెట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా భద్రతా బలగాలను ప్రశంసించారు.

సాయుధ దళాలను చూసి గర్వపడుతున్నామన్నారు. మావోయిజం ముప్పును తొలగించేందుకు, ప్రజలకు శాంతియుత, ప్రగతిశీల జీవితాన్ని అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని 'ఎక్స్' వేదికగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. నక్సల్స్



నిర్మూలన ఇదో మైలురాయి విజయమని పేర్కొన్నారు. సీపీఐ మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నేత, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు సైతం ఉన్నారని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నేతను దళాలు మట్టుబెట్టడం ఇదే తొలిసారని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలను అభినందించారు. 2026 మార్చి 31లోగా నక్సలిజాన్ని అంతమొందిస్తామని షా స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్‌పై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ స్పందిస్తూ.. మార్చి 2026 నాటికి దేశంలో, ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజాన్ని అంతం చేయాలన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంకల్పాన్ని బలోపేతం చేస్తూ.. భద్రతా దళాలు నిరంతరం విజయం సాధిస్తున్నాయని.. లక్ష్యం వైపు వేగంగా కదులుతున్నాయని అన్నారు. క్లిష్ట భౌగోళిక పరిస్థితులు, అనేక సవాళ్లు ఉన్నప్పటికీ వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఈ నిర్ణయాత్మకంగా నారాయణపూర్‌లోని ఛత్తీస్‌గఢ్ పోలీసుల డీఆర్‌జీ యూనిట్ పూర్తి నిబద్ధత, దృఢ సంకల్పంతో పూర్తి చేస్తోందన్నారు. సైనికులు సాధించిన ఈ విజయం ప్రశంసనీయమని, వారి ధైర్యసాహసాలకు తాను సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఎన్‌కౌంటర్‌లో అమరుడైన జవాన్‌కు నివాళులర్పించారు. గాయపడ్డ వారంతా వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# నీటి వివాదం.. పాక్ హోంమంత్రి ఇంటికి నిప్పు

**ఇస్లామాబాద్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌ను దెబ్బ కొడుతూ భారత్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో సింధూ నదీ జలాలతో ముడిపడిన అంశం ఒకటి. భారత్ తీసుకున్న నిర్ణయంతో పాకిస్తాన్ సింధ్ ప్రావిన్స్‌లో నిరసనలు మిన్నంటాయి. నీళ్లు లేకపోవడంతో పాక్ ప్రజలు ఎదురు తిరిగారు. పాక్ హోంమంత్రి జియా ఉల్ హసన్ ఇంటిని తగలబెట్టారు. ఈ సంఘటన భద్రత, ప్రజల ఆగ్రహాన్ని అదుపు చేయడంలో ప్రభుత్వ సామర్థ్యంపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నీటి కటకటతో నిరసనకారులు హోంమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బహిరంగంగా ఏకే 47 గన్నుతో గాల్లోకి కాల్పులు జరుపుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



### పాకిస్తాన్‌లో నీటి సంక్షోభం

సింధు నది నుండి నీటిని మళ్లించి,పంజాబ్‌కు నీటి సరఫరాను పెంచేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం కాలువను నిర్మించాలని యోచిస్తోంది. కానీ సింధ్‌లోని స్థానికులు ప్రభుత్వ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం వల్ల తమ వ్యవసాయ భూములకు,తాగునీటికి ముప్పు వాటిల్లుతుందని, ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్నామని ఈ ప్రాజెక్ట్ పరిస్థితిని మరింత దిగజార్చుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లాభం కోసం పాకిస్తాన్ సైన్యం సైతం వ్యవసాయంలో భాగస్వామ్యం కావడం.. వంటి అంశాలపై పాక్ ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. తాజాగా, ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్థానికులు జాతీయ రహదారిని దిగ్బంధించడానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంతో అక్కడ నిరసనలు మిన్నంటాయి. పోలీసులు భారీ ఎత్తున మోహరించి ఆందోళనకు దారితీసింది. ఇది ఘర్షణలకు దారితీసింది. ఈ హింసాత్మక ఘటనలో ఇద్దరు పౌరులు మరణించారు.పోలీసు అధికారులతో సహా అనేక మంది గాయపడ్డారు. నిరసనకారులు మోరోలోని హోంమంత్రి ఇంటిపై కూడా దాడి చేసి తగలబెట్టారు. పోలీసు చర్యకు ఆదేశించినందుకు స్థానికులు మంత్రిపై మండిపడుతున్నారు. నీటి కొరత కారణంగా సింధ్ విధ్వంసానికి దారితీసే విధానాలకు ఆయన మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. నిరసనకారులు ఆసుపత్రిలో గాయపడిన పోలీసు అధికారులపై దాడి చేయడంతో మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. నిరసనకారులు యూరియా ఇతర ఎరువులతో వెళ్తున్న ట్రక్కులను దోచుకుని ఆపై వాటిని తగలబెట్టారు.

### స్పందించిన పాక్ ప్రభుత్వం

ఈ ఆందోళనపై పాక్ ప్రభుత్వం స్పందించింది. సింధ్‌లో భద్రతను బలోపేతం చేసే దిశగా పారామిలిటరీ దళాలను మోహరించారు. దాడులలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### పహల్గాం ఉగ్రదాడితో

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు తొమ్మిదేళ్లపాటు విస్తతస్థాయి చర్చల తర్వాత 1960 సెప్టెంబర్ 19వ తేదీన నాటి భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు ఈ చరిత్రాత్మక ఒప్పందంపై సంతకాలు చేశారు.ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్తాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.దీంతో పాక్‌లో నీటి సమస్య ఉత్పన్నమవుతున్నాయి.

# వక్ఫ్ అనేది ప్రాథమిక హక్కు కాదు..
# సుప్రీంకోర్టులో కేంద్రం

**ఢిల్లీ:** వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టులో బుధవారం కూడా విచారణ కొనసాగుతోంది. వక్ఫ్ అనేది ప్రాథమిక హక్కు కాదు.. చారిటీ మాత్రమేని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తమ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో ఇవాళ కూడా సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోని పలు కీలక అంశాలను ప్రస్తావించిన కేంద్రం.. బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలు పరిష్కరించలేని సమస్యలను వక్ఫ్ చట్ట సవరణలతో పరిష్కారం లభించిందంటూ పేర్కొంది. వక్ఫ్ బోర్డును ముస్లిం మతంలో ముడిపెట్టటం సరికాదని తెలిపింది. వక్ఫ్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై నిన్న(మంగళవారం) కూడా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీ ధర్మాసనం.. వక్ఫ్ (సవరణ) చట్టం%–%2025 అమలుకు సంబంధించి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వు లివ్వాలన్నా అందుకు తగిన ప్రాతిపదిక తప్పనిసరని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు చేసే చట్టాలు రాజ్యాంగబద్ధమేనన్నది సాధారణ భావన. వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేసేందుకు ప్రభుత్వానికి అధికారం, రాష్ట్ర, కేంద్ర వక్ఫ్ బోర్డుల కూర్పు,



వివాదాస్పద ఆస్తులను కలెక్టర్ విచారణ సమయంలో వక్ఫ్‌గా పరిగణించబోమన్న నిబంధనపై మధ్యంతర ఉపశమనం కావాలంటే ఆ మేరకు గట్టి ప్రాతిపదిక తప్పనిసరని సీజేఐ పేర్కొన్నారు. ఆ మూడు అంశాలపైనే వాదనలు వింటామని గత విచారణ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేయడం తెలిసిందే. దాంతో వాటి అమలు దిశగా ప్రస్తుతానికి ఎలాంటి చర్యలూ తీసుకోబోమని ఆ సందర్భంగా కోర్టుకు కేంద్రం హామీ ఇచ్చింది. చట్టం అమలుకు సంబంధించి ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులూ ఇవ్వొద్దని అభ్యర్థించింది. వక్ఫ్ భావనలోనే లౌకికత్వం ఇమిడి ఉందని మంగళవారం సమర్పించిన నోట్‌లో కేంద్రం పేర్కొంది. "వక్ఫ్ చట్టం జాతీయ అవసరం. మత స్వేచ్ఛకు భంగం కలగని రీతిలో వక్ఫ్‌కు సంబంధించిన పలు లౌకికపరమైన అంశాల మెరుగైన నిర్వహణే దాని ఉద్దేశం" అని పేర్కొంది. దానితో పిటిషనర్ల తరఫున న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వి విభేదించగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. "స్పష్టమైన సందర్భం వెల్లడవనప్పుడు ఉపశమనం ఇవ్వలేం. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదు. మేం ఇంతకన్నా చెప్పాల్సిన అవసరం లేదు" అన్నారు. గతంలో ధర్మాసనం పేర్కొన్న మూడు అంశాలకే విచారణను పరిమితం చేయాలని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యర్థించారు. దాన్ని సిబల్, సింఘ్వి తీవ్రంగా వ్యతిరేకించారు. "వివాదాస్పద చట్టంలోని కొన్ని అంశాలకే విచారణను పరిమితం చేయజాలం. ఢిల్లీ జామా మసీదు వంటి రక్షిత కట్టడాలు కూడా ప్రస్తుతం వక్ఫ్ ఆస్తులుగా ఉన్నాయి. కొత్త చట్టం ప్రకారం వాటి వక్ఫ్ హోదా రద్దవుతుంది. పైగా వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చొప్పించేందుకు వీలు కల్పించారు" అని వాదించారు. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరుల సంఖ్య రెండుకు పరిమితం కదా అని సీజేఐ ప్రశ్నించగా, అది కూడా ఎక్కువేనని సిబల్ అన్నారు. పార్లమెంటు చట్టాలపై కోర్టులు సాధారణంగా స్టే ఇవ్వరాదన్న కేంద్రం వాదనపై సింఘ్వి అభ్యంతరం వెలిబుచ్చారు. సాగు చట్టాలపై సుప్రీంకోర్టు గతంలో స్టే ఇచ్చిందని గుర్తు చేశారు.

## బలూచ్ బాంబ్ దాడిపై పాక్ ఆరోపణలు.. తోసిపుచ్చిన భారత్



**న్యూఢిల్లీ:** బలూచిస్థాన్‌లో స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో ప్రమేయం ఉందన్న పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తోసిపుచ్చింది. పాక్ సైన్యం నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నదని విమర్శించింది. ఉగ్రవాదానికి కేంద్రంగా పేరుగాంచిన పొరుగు దేశం అలాంటి వాదనలు చేయడం సాధారణమని పేర్కొంది. బలూచిస్థాన్‌లోని స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో నలుగురు విద్యార్థులు సహా ఆరుగురు మరణించారని, 12 మందికి పైగా గాయపడ్డారని బలూచిస్థాన్ సీఎం సర్ఫరాజ్ బుగ్టి మీడియాకు తెలిపారు. కాగా, ఈ దాడిలో భారత్ ప్రమేయం ఉందని పాకిస్థాన్ మిలిటరీ మీడియా విభాగం ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ (ఐఎస్‌పీఆర్) ఆరోపించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ దీనిని తీవ్రంగా ఖండించారు. నిరాధారమైన ఆరోపణలని అన్నారు. 'ఉగ్రవాదానికి ప్రపంచ కేంద్రంగా ఉన్న దాని ఖ్యాతి నుంచి దృష్టిని మళ్లించడానికి, సొంత ఘోర వైఫల్యాలను దాచడానికి, పాకిస్థాన్ తన అంతర్గత సమస్యలన్నింటికీ భారత్‌ను నిందించడం ఆ దేశ స్వభావంగా మారింది' అని విమర్శించారు.

## ఆపరేషన్ కగార్.. భద్రత బలగాల నెక్స్ట్ టార్గెట్ అతడేనా?



**ఛత్తీస్‌గఢ్:** భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు మృతి చెందడంతో భద్రత బలగాలు మరింత దూకుడు పెంచాయి. పార్టీలో కీలక నేతగా ఉన్న మడావి హిడ్మా టార్గెట్‌గా కేంద్ర హోంశాఖ ఆపరేషన్ మొదలుపెట్టింది. అంబుజ్‌మడ్ దండకారణ్యంలో హిడ్మా కోసం రెండు వేల మంది భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌ఐఏ హిట్ లిస్టులో హిడ్మా ఉండగా, మావోయిస్టు పార్టీలో 18 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ గుర్తించినట్లు సమాచారం. రాబోయే 10 నెలలు కీలక నేతలు టార్గెట్‌గా ఆపరేషన్ కొనసాగుతోంది. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు ఎక్కడెక్కడ షెల్టర్ జోన్ తీసుకున్నారన్నదానిపై పూర్తి వివరాలను కేంద్ర హోంశాఖ సేకరిస్తోంది. మరో వైపు నంబాల కేశవరావు మృతిపై మావోయిస్ట్ పార్టీ ఎటువంటి ప్రకటన చేయలేదు. కేశవరావు మృతిని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా ప్రకటించారు. తాజా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అత్యవసర సమావేశమైంది.

## యూపీఐ లావాదేవీలు ఇక మరింత సురక్షితం




దేశంలో మొబైల్ ఫోన్ల ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలు, ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. టెలికాం శాఖ (డాట్) బుధవారం 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్' (ఎఫ్ఆర్ఐ) అనే నూతన వ్యవస్థను భాగస్వామ్య పక్షాలతో పంచుకోనున్నట్లు ప్రకటించింది. ఈ విశ్లేషణాత్మక సాధనం, సైబర్ మోసాల నివారణలో ఆర్థిక సంస్థలకు ముందుగానే కీలక సమాచారాన్ని అందించి అప్రమత్తం చేస్తుంది. డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ లో భాగంగా అభివృద్ధి చేసిన ఈ ఎఫ్ఆర్ఐ వ్యవస్థ, ఏదైనా మొబైల్ నంబర్‌కు డిజిటల్ పద్ధతిలో డబ్బు పంపేటప్పుడు ఆ నంబర్‌తో ముడిపడి ఉన్న ఆర్థిక మోసాల ప్రమాదాన్ని తెలియజేస్తుంది. దీనివల్ల సైబర్ రక్షణ మరింత పటిష్టమవడంతో పాటు, ధృవీకరణ ప్రక్రియలు మెరుగుపడతాయని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక మొబైల్ నంబర్ ఆర్థిక మోసాలకు పాల్పడే అవకాశం ఎంత ఉందనేదాని ఆధారంగా దానికి 'మధ్యస్థం', 'అధికం' లేదా 'అత్యంత అధికం' అనే రిస్క్ కేటగిరీలను ఈ ఎఫ్ఆర్ఐ నిర్ధారిస్తుంది. దేశవ్యాప్తంగా 90 శాతానికి పైగా యూపీఐ లావాదేవీలు నిర్వహిస్తున్న ఫోన్‌పే, పేటీఎం, గూగుల్ పే వంటి ప్రముఖ యూపీఐ వేదికలు ఇప్పటికే ఈ డీఐపీ హెచ్చరికలను తమ వ్యవస్థలలో అనుసంధానించుకునే ప్రక్రియను ప్రారంభించాయి. ఒక ప్రముఖ యూపీఐ సంస్థ, అనుమానిత లావాదేవీల విషయంలో కొంత జాప్యం చేస్తూ, వినియోగదారులకు హెచ్చరికలు పంపి, వారి అనుమతి తీసుకునే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇతర బ్యాంకులు కూడా ఈ సమాచారాన్ని సైబర్ మోసాల నివారణకు చురుగ్గా వినియోగిస్తున్నాయని పేర్కొంది. దేశంలో యూపీఐ చెల్లింపులు అత్యంత ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో, ఈ కొత్త వ్యవస్థ లక్షలాది మంది పౌరులను సైబర్ మోసాల బారిన పడకుండా కాపాడగలదని భావిస్తున్నారు. అనుమానిత మోసాలపై టెలికాం, ఆర్థిక రంగాల్లో త్వరితగతిన, సమష్టిగా చర్యలు తీసుకోవడానికి ఎఫ్ఆర్ఐ వీలు కల్పిస్తుంది. సైబర్ నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలిన, పునఃపరిశీలనలో విఫలమైన, నిర్దేశిత పరిమితులను మించిన మొబైల్ నంబర్ల జాబితాను టెలికాం శాఖకు చెందిన డిజిటల్ ఇంటెలిజెన్స్ యూనిట్ క్రమం తప్పకుండా సంబంధిత సంస్థలతో పంచుకుంటుంది. ఈ నంబర్లను కూడా సాధారణంగా ఆర్థిక మోసాలకు ఉపయోగిస్తుంటారు. ఏదైనా అనుమానిత మొబైల్ నంబర్‌ను గుర్తించిన వెంటనే, దానిపై విశ్లేషణ జరిపి, ఆర్థిక రిస్క్ స్థాయిని నిర్ధారించి, ఆ సమాచారాన్ని డీఐపీ ద్వారా అన్ని భాగస్వామ్య పక్షాలకు ఎఫ్ఆర్ఐ తక్షణమే తెలియజేస్తుంది. టెలికాం వనరుల దుర్వినియోగాన్ని నిరోధించడానికి, జాతీయ స్థాయిలో సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అమలు చేయడానికి, భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయడానికి టెలికాం శాఖ కట్టుబడి ఉందని, తద్వారా పౌరులందరికీ సురక్షితమైన టెలికాం వాతావరణాన్ని కల్పిస్తామని డాట్ స్పష్టం చేసింది.

# తెలంగాణలో భారీ వర్షం..

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలుచోట్ల వర్షం కురుస్తోంది. మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, తిరుమలగిరి, బేగంపేట, అల్వాల్, సైదాబాద్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డలో వర్షం పడుతోంది. దీంతో పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షం కురుస్తోంది. నర్సంపేట, ఖానాపురం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



**రానున్న మూడు రోజులు తెలంగాణలో వర్షాలు**

ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. బుధవారం తూర్పు, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్‌తో పాటు సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉంది. పలుచోట్లు పిడుగులు పడే అవకాశం ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

రాత్రి సమయంలో హైదరాబాద్‌లో తీవ్రమైన తుఫాను వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అప్రమత్తం అయ్యింది. సాయంత్రం పనులు ముగించుకుని వెళ్లేవాళ్లను అప్రమత్తం చేస్తోంది. మ్యాన్ హోల్స్, కరెంట్ పోల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నగర ప్రజలకు సూచించింది. ఇదిలా ఉంటే.. ద్రోణి, ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాజధాని నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో(%ఉవశ్రీఖఅస్త్రుఖ ఝఖఅం%) ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులపాటు ఈదురు గాలులు, పిడుగులతో కూడిన భారీ వానలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేసింది. ఇక పంట చేతికొచ్చే సమయం కావడంతో అప్రమత్తంగా ఉండాలని రైతులకు అధికార యంత్రాంగం సూచిస్తోంది.

**తెలంగాణకు రెయిన్ అలర్ట్**

వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెయిన్ అలర్ట్ జారీ చేసింది. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉండడంతో.. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ముందస్తు ప్రణాళికలతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. అలాగే..ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బెటాలియన్లను సైతం అందుబాటులో ఉండాలని ఆదేశించింది. "ఋతుపవనాలు ముందుగా రాబోతున్నాయి. అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండాలి. 2024లో కురిసిన భారీ వర్షాలకు %చీణ=ఖీ% అందుబాటులో లేకపోవడంతో గోల్డెన్ అవర్ కోల్పోయాం. 2024 సెప్టెంబర్ లాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కావొద్దు. జిల్లాల్లో కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు, సమన్వయం చేసుకోవాలి. సింగరేణి లో ప్రత్యేక శిక్షణ పొందిన రెస్క్యూ టీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి" అని సర్క్యులర్‌లో డిజాస్టర్స్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ కీలక ఆదేశాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సీఎస్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. కలెక్టర్లు.. కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలి. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలి. ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు లేకుండా చూడాలి. జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వయంతో పని చేయాలి. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలి" అని సీఎస్‌ను ఆదేశించారాయన.

# ఏసీ కంప్రెసరే కారణం... తేల్చి చెప్పిన ప్రాథమిక నివేదిక

**హైదరాబాద్ :** హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మె?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మె?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్‌ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం :** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్ సీఎస్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.

ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు.

## దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

-మొదటిపేజీ తరువాయి

తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రానికి అండగా నిలబడాల్సిన సమయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయటకు రాలేదు. మేం బయటకు వచ్చి మద్దతు తెలిపాం. ఆనాడు కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి.. ఈరోజు రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు. తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారు. సెక్రటేరియట్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు ఆ వ్యాఖ్యలు చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్



**సూర్యాపేట:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌కు ప్రమాదం తప్పింది. ఉత్తమ్ హెలికాప్టర్ కోదాడలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలిసింది. వివరాల ప్రకారం.. మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా.. వాతావరణశాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్.. కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

## కాంగ్రెస్, భాజపా నాటకంలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ప్రజాపాలన.. కమీషన్ల పాలనగా మారిందని ఆరోపించారు. "ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా ఎగిరిపోతాయి. న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయతీ ఎప్పటికీ ఓడిపోదు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కూలి చనిపోతే ఇంకా మృతదేహాలు బయటకు తీయలేదు. నల్గొండలో సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలింది.. ఇప్పటికీ చర్యల్లేవు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది. రూ.4 వేల పింఛన్ల మాట ఏమైంది" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## టీకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావుకు షోకాజ్ నోటీసులు... కారణం ఇదే!

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై వ్యాఖ్యలు, నిరసనలే కారణం**

**క్రమశిక్షణ ఉల్లంఘించారన్న జాతీయ మహిళా కాంగ్రెస్**

**ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సునీతా రావుకు ఆదేశం**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత వ్యవహారాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేయడం కలకలం రేపుతోంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమాలపై కాంగ్రెస్ హైకమాండ్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. క్రమశిక్షణ నియమావళిని ఉల్లంఘించిన కారణంగా సునీతా రావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈ నోటీసులు పంపినట్లు సమాచారం. పార్టీలో ఏవైనా సమస్యలుంటే అంతర్గత వేదికలపై చర్చించాలని, బహిరంగంగా ఆరోపణలు చేయడం, నిరసనలకు దిగడం సరికాదని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నోటీసులో, సునీతా రావు తన వైఖరిపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నిర్దేశిత గడువులోగా సమాధానం రాకపోతే, కాంగ్రెస్ పార్టీ నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించినట్లు సమాచారం. కొద్ది రోజుల క్రితం సునీతా రావు, గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాంబర్ ఎదుట కొందరు మహిళా నాయకులతో కలిసి ధర్నాకు దిగిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు నామినేటెడ్ పదవుల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని, వారికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళలకు తగిన వాటా దక్కడం లేదని, పార్టీ నాయకత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా, మహేష్ గౌడ్ తన బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె చేసిన ఆరోపణలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. అధికార పార్టీలో ఉంటూ, పార్టీ కార్యాలయంలోనే టీపీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేస్తూ నిరసనకు దిగడాన్ని జాతీయ మహిళా కాంగ్రెస్ నాయకత్వం సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సునీతా రావుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ కోరినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## తీరనున్న 3 జిల్లాల ప్రజల ఆశలు

**నిజామాబాద్ :** దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల ప్రజల చిరకాల వాంఛ నెరవేర ఉంది. జాతీయ రహదారి 63 నువ్వు అభివృద్ధి పరుస్తూ నాలుగు లైన్ల రహదారిగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కృషి మేరకు పనులు ప్రారంభం కానున్నాయి. మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల హైవే నిర్మాణానికి పర్యావరణ అనుమతులను మంజూరు చేసింది. చాలా కాలం నుంచి ఉన్న ప్రజల చిరకాల కోరిక నెరవేరబోతుంది.దీనికి సంబంధించి త్వరలో టెండర్లు ఆహ్వానించి మూడేళ్లలో నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎన్ హెచ్ 63 నీ నాలుగు లైన్లుగా విస్తరించి, పట్టణాలు మరియు గ్రామాల దగ్గర బైపాస్ నిర్మించబోతున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టు పూర్తి అవడానికి రూ.3,850 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కలలు కంటున్న కలలు త్వరలో నెరవేరబోతున్నాయి.ఏళ్ల తరబడి ఆర్మూరు, జగిత్యాల, మంచిర్యాల ప్రాంతానికి చెందిన ప్రజలు ఎదురుచూస్తున్న హైవేకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయింది. తాజాగా ఈ రోడ్డు నిర్మాణానికి వీలుగా ఉండే విధంగా అటవీ మరియు పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. దాంతో త్వరలో టెండర్లు పిలిచి నిర్మాణ పనులను చేపడతారు. మరో మూడు ఏళ్లలో ఈ హైవే పూర్తవుతుందని తెలుస్తుంది.ఎన్ హెచ్ 63 ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో దీనిని నాలుగు లైన్లుగా నిర్మించాలంటే చాలామంది ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. డబుల్ ట్రాక్ రోడ్లో చాలామంది ప్రమాదాలకు గురయ్యారు.

# సంపాదకీయం

## ఉగ్రవాదానికి మంగళం పలకాలి


ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఒక చోట ఏవో అలజడులు చెలరేగుతూనే ఉన్నాయి. మానవ రుధిరం ఏరులై ప్రహహిస్తూనే ఉంది. మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో మారణకాండ విశృంఖల విహారం చేస్తూనే ఉంది. ఒక వైపు ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. ఇజ్రాయెల్, హమాస్ దాడులు గాజాను రక్తం సిక్తం చేసాయి. పాక్ ప్రేరణతో భారత్‌లో సీమాంతర ఉగ్రవాదం ప్రబలింది. ఇటీవల పహల్గాంలో అమాయకులను ఉగ్రవాదులు అత్యంత దారుణంగా కాల్చిచంపడంతో భారత్-పాక్‌ల మధ్య తీవ్రమైన ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మనుషుల ప్రాణం తీసే మానసిక ఉన్మాదం పతాక స్థాయికి చేరింది. ఇతర దేశాలను నరమేథంతో దారికి తెచ్చుకోవాలనే పరాకాష్ఠకు చేరిన పైశాచిక అకృత్యాన్ని 'ఉగ్రవాదం' గా పేర్కొనవచ్చు. ఉగ్రవాదం ఆధునిక కాలంలో కొనసాగుతున్న అత్యంత క్రూరమైన ఆటవిక చర్య. ఉగ్రవాదం భారతదేశానికి ఒక విషమ సమస్యగా మారింది. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా భారతదేశం అనేక రూపాల్లో కొనసాగుతున్న ఉగ్రవాదం వలన నష్టపోతూనే ఉంది. దేశవిభజన సమయంలోనే అనేక విధాలుగా నష్టపోయాం. ఇప్పుడు కూడా ఉగ్రవాదం రూపంలో పరాయి మూకలు దేశాన్ని కబళించాలని చూస్తున్నాయి. ఇతరుల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను గుర్తించి గౌరవించిన దేశానికి నేటికీ కష్టాలు తప్పలేదు. బంగ్లా విమోచనకోసం పోరాడినా, లంకేయుల దేశసమగ్రత కోసం శ్రీలంకకు శాంతి సైన్యాన్ని పంపించి కాపాడినా భారత దేశానికి శత్రుబాధలు తప్పలేదు, చేదు ఫలితాలను చవిచూస్తున్నాం. పొరుగు దేశాల్లోని ఉగ్రవాదుల పంజాకు భారతదేశం మూల్యం చెల్లించుకోవడం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అదొక అనాగరిక, అమానుష ప్రక్రియగానే భావించాలి. అమాయ ప్రజల రుధిరంతో తడిసిన కర్కశమూకల వికృత ఆగడాలకు అడ్డాగా మారిన ఉగ్రవాద సంస్థలకు ఊతమిచ్చే ఏ దేశమైనా తమ పాపకృత్యాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. రాయబారాలతో, ఒప్పందాలతో రాజీపడని మనస్తత్వాలకు దండోపాయమే శరణ్యమన్న సూత్రం ఇటీవల భారత్ జరిపిన ఆపరేషన్ సందూర్ నిరూపించింది. ఉగ్రవాద శిబిరాల ధ్వంసం ఉరిమురిమి చూసే ఉగ్రదేశమైన పాకిస్తాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. భారత శాంతి వచనాలను పొరుగు దేశం అసమర్థతగా భావించడం తెంపరితనం. అవసరార్థ స్నేహాలను చూసుకుని పాక్ రెచ్చిపోతే భారత్ నుంచి ప్రతిఘటన అంతకు వెయ్యి రెట్లుంటుందనే వాస్తవాన్ని దాయాది దేశం గమనించాలి. నాగరికత వెల్లివిరిసిన నేటి ప్రపంచంలో మనుషుల రక్తం తాగే ఉగ్రవాద మూకలు ఆటవిక మానవులకంటే వికృతంగా, క్రూరంగా ప్రవర్తించడం మానవత్వానికే మాయని మచ్చ. ప్రపంచమంతా ఉగ్రవాదాన్ని అసహ్యించుకుంటున్నా 'నవ్విపోదురు గాని నాకేటి సిగ్గు' అనే రీతిలో పాక్ బరితెగించింది. పాక్ ప్రభుత్వం, మిలిటరీ ఉగ్రవాదులకు అండగా నిలబడడం దౌర్భాగ్యం. ఉగ్రవాదుల పీడ వదిలించుకోలేని పాక్ ఆర్థికంగా పతనావస్థకు చేరింది. పాక్‌లో అంతర్గత సంక్షోభం విభజన దశకు చేరుకుంది. తన ఇంటిని చక్కదిద్దుకోలేని పాక్ భారత్‌ను నాశనం చేయాలను కోవడం దుర్మార్గమైన చర్య. వ్యక్తులను, వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక మూలాలను ధ్వంసం చేయడమే కాకుండా అమాయక ప్రజల ప్రాణాలను అలవోకగా బలితీసుకుంటూ, నిరంతరం అశాంతిని ప్రజ్వలింపచేస్తూ ఆయా దేశాలను ఆక్రమించుకోవడమో, తమ కనుసన్నల్లో మసలుకునేటట్లు చేయడమో కొన్ని దేశాలకు నిత్యకృత్యంలా మారింది. మానవత్వం నశించిన కరడుగట్టిన పైశాచిక వాదులను సమూహాలుగా ఏర్పాటు చేసి, ఇతర దేశాల్లో మారణహోమం సృష్టించడమే ధ్యేయంగా ఏర్పాటయిన విధ్వంసకారక సంస్థలే ఉగ్రవాద సంస్థలు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో అశాంతిని సృష్టించే సామ్రాజ్యవాద శక్తులు ఒకవైపు, అకారణ కలహాలతో నిరంతరం ప్రజల ప్రాణాలను బలితీసుకుంటూ, ఏదో సాధించాలన్న తపనతో మానవత్వాన్ని మంటగలిపి, ఆ మంటల్లో చలికాచుకునే పైశాచికత్వం మరోవైపు ప్రపంచంలో ప్రబలిపోతుండడం విచారకరం. మానవత్వపు ఛాయలు విచ్ఛిన్నకారుల మనస్సుల్లో మచ్చుకైనా కానరావు. కరడుగట్టిన రాక్షసత్వమే నైజంగా బతికే ఉగ్రవాదులను విప్లవకారులుగా, సంస్కర్తలుగా కీర్తించే దేశాలను, ఉగ్రమూకలకు వత్తాసు పలుకుతూ, వారు సాగించే ఘోర హింసాకాండకు ఆర్థికంగా, నైతికంగా సహకరించే దేశాల అనైతిక పోకడలను వర్ణింపతరం కాదు. మతమౌఢ్యవాదంతోనో, సామ్రాజ్యవాదంతోనో, స్వేచ్ఛ పేరుతోనో అమాయకుల కుత్తుకలను ఖండించే దుశ్చర్యలకు పాల్పడే కర్కశవాదం నుండి పుట్టిన ఉగ్రవాదాన్ని కూకటివ్రేళ్ళతో పెకలించాయి. చాలామంది ఉగ్రవాదులకు తాము సాగిస్తున్న మారణ కాండకు సంబంధించి సహేతుకమైన కారణం కనిపించదు. ఉగ్రవాదం కూడా కొంత మందికి ఉపాధినిచ్చే ముడిసరుకుగా మారడం అత్యంతహేయం, అమానవీయం. అశాంతిని సృష్టించడం వలన సాధించేదేమీ ఉండదన్న నగ్నసత్యం ఇప్పుటి వరకూ జరిగిన మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు నిరూపించాయి. అమాయకుల ప్రాణాలు బలికావడం తప్ప ఉగ్రవాదుల దుశ్చర్యల వలన ఒనగూడే ప్రయోజనం శూన్యమని ప్రపంచంలో అనేక విధ్వంసాలు సృష్టించి తెరమరుగైన ఉగ్రవాద సంస్థల దృష్టాంతాలను గమనించాలి. భారత దేశం శాంతి కాముక దేశం. ఈ శాంతి వచనాల వల్ల ఇప్పటికే దేశం ఎంతో కోల్పోయింది. భవిష్యత్తులో మన దేశం ఇలాంటి శాంతి వచనాలు వల్లించడానికి సంసిద్ధంగా లేదు. వ్యూహానికి ప్రతివ్యూహం.. దెబ్బకుఎదురుదెబ్బ అన్నట్టుగా ముందుకు సాగితేనే శత్రుదేశాలు దారిలోకి వస్తాయి. చాలా కాలం నుండి మన దేశం అగ్రరాజ్యాల ఒత్తిడి వలనో, ఐక్యరాజ్య సమితి హితవచనాలు పాటించడం వలనో పొరుగు దేశాలు మన దేశాన్ని అనేక ఇబ్బందులకు గురిచేసాయి. ఎంతో మంది భారతీయ ముద్దుబిడ్డలు ఈ దేశ సమైక్యత కోసం బలి దానం గావించబడ్డారు. వారి రక్తతర్పణం వృథాగా పోలేదు. చనిపోయిన వీరుల త్యాగ ఫలం వలనే భారత దేశం సమైక్యంగా మనగలుగుతున్నది. భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ప్రాణత్యాగం చేసిన మే 21 వ తేదీని ప్రతీ ఏటా 'జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినం' గా పాటిస్తూ ఉగ్రవాదంపై అలుపెరుగని పోరు సాగిస్తున్నది.

# సుమధుర గాయకుడు ఎంఎస్




"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీరామ నవమి నేపథ్యంలో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వసాధారణమే. అంతేకాక, ఆంజనే య, రామాలయాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరాకాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాతతరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అనగానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావదాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతున్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధురమైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు. ఈయన విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించా రు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన సి.హెచ్. నారాయణరావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటి నేపథ్య గాయకులుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటిరాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసించి న ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చు కున్నారు. కొన్ని పాటలు రాసి నల్లపిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాం తంలో మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974 వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసారు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఎర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హనుమాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువ దించారు, తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్స రంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబా దులో తుది శ్వాస విడిచారు.

# దళిత జనబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ



అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 - ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు న్కెజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితుల్కెన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, థేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది - హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

## భారతీయ పునరుజ్జీవన పితామహుడు

భారత సంఘ సంస్కరణల చరిత్ర లోనే రామ్మోహన్ రాయ్ పేరు, సతీ సహగమనాన్ని రూపుమాపడంతో ముడిపడి చిరస్థాయిగా నిలిచి పోయారు. రామ్మోహన్ రాయ్, హిందూ పూజారుల అధికారాన్ని ధిక్కరించి, ఆ కాలములో సాధార ణమైన బహు భార్యత్వం నేరమని జనులకు నచ్చ చెప్పారు. రాజా రామ్మోహన్ రాయ్ ఆధునిక భారత పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియా జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవన పితా మహుడు, ఆధునిక భారత నిర్మాత. రామ్మోహన్ రాయ్ (మే 22, 1772 - సెప్టెంబరు 27, 1833) భారత దేశంలో మొదటి సామాజిక, మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. ఆయన విశేష ప్రభావం రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగాల లోనే కాకుండా హిందూమతం పైన కూడా కనపడుతుంది. ఉపనిషత్తు ల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరిం చి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యం పై చైతన్యం కలిగిం చారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహ గమనాన్ని నిషేధిం చారు. వితంతు పునర్వివాహం, మహిళల కు ఆస్తి హక్కుల కోసం అతను పోరాడారు. అందరికీ విద్య ముఖ్యంగా స్త్రీ విద్య వల్ల దేశం పురోగతి మారుతుందని నమ్మారు. బాల్య వివాహ రద్దు చట్టం తెచ్చా రు. వితంతు పునర్వివాహాలు కోసం కృషి చేశారు, స్త్రీ పురుషులకు సమాన హక్కులు కోసం గట్టిగా పోరాడారు. ముఖ్యంగా ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి కృషిచేశారు. రాజా రామ్మోహన్ రాయ్ బెంగాల్ లోని రాయ్ రాధా నగర్ లో 1772 మే 2 న జన్మించారు. ఆయన తండ్రి రమాకాంత్ వైష్ణవుడు, కాగా తల్లి తరిణి శాక్త మతానికి చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసిం చారు.

# పేదల పెన్నిధి..







**మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని..**
**బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి..**
**ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే21(సూర్యరేఖ)** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా యూనివర్సిటీలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి,బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు.కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు.ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. బలహీన వర్గాల నాయకుడు,నవ భారత నిర్మాణ సృష్టికర్త దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు.దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లి న ఆ ఘనత ఆయనకే దక్కిందన్నారు.భారతదేశానికి ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు,అభివృద్ధి గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ,పలుకు చెరువు మహేష్,రగడపల్లి శ్రవణ్,బ్లాక్ అధ్యక్షులు మొహమ్మద్ కాలేద్,బిబ్లాక్ డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇస్మాయిల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్,అనుముల జాన్ పాల్, లక్ష్మారెడ్డి,జాంగిర్ ఖాన్,ప్రశాంత్,భరత్ రెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీవర్ధంతి వేడుకలు





**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)** మల్లాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనేనని అన్నారు. 18 ఏండ్లకే యువకులకు ఓటు హక్కును కల్పించారని తెలిపారు.దేశ యువతకి రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీ.జీ. సుదర్శన్ ఉమేష్ గౌడ్,సుదర్శన్,బాల్ రాజ్ గౌడ్ మక్తలా రాజుగౌడ్ బాలరాజ్ గౌడ్ కోయలకొండ రాజేష్,కప్పర సాయి,మహేష్ నాయక్ వి.శ్రీనివాస్ మనోహర్ రూపేందర్ రెడ్డి మల్లు సంపత్ రింకు రాహుల్ శేఖర్,శైలజ,సతీష్ సోనీ నజమా లక్ష్మి ఇజ్రాతబానో శ్రీనివాస్ యాసీన్ హరి రఘులతోపాటు మహిళా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్. ఎస్.యు. ఐ,బిసి.ఎస్ టి,ఎస్ సి,బీసీ సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న ఉపాధ్యాయులు శిక్షణ తరగతులు..




**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ వృత్యంతర శిక్షణ కార్యక్రమం బుధవారం రెండవ రోజు కొనసాగింది. తెలుగు ఆంగ్ల గణిత పరిసరాల విజ్ఞానం విషయాలకు సంబంధించిన సామర్థ్యాల పెంపుదల కోసం శిక్షణా తరగతులు రిసోర్స్ పర్సన్స్ ల చేత సెషన్ల వారిగా అందించబడ్డాయి.పిల్లలలో మౌలిక భాష గణిత పరిసరాల విజ్ఞాన శాస్త్రం భావనలను విద్యార్థులలో పెంపొందించడం కోసం పాఠశాల విద్యాశాఖ ఈ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని కోర్సు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న నిజాంపేట మండల విద్యాధికారి సాంగని యాదగిరి తెలిపారు.అలాగే రానున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మార్చుకోవాలని.. విద్యార్థులలో ఉన్న సామర్థ్యాలను వెలికితీయుటకు కృత్యాలను అవలంబించాలని..వార్ల శాస్త్రీయ నైతిక విలువలు పెంపొందించాలని గెస్ట్ లెక్చరర్ గా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందరచారి ఉపాధ్యాయులకు మోటివేషనల్ క్లాసు ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు దేశపతి మోహన్,వెంకటేష్,మహేశ్వర్, సాగరిక,స్వప్న రాజశేఖర్,పరశురాములగౌడ్, శ్రీకాంత్,పాల్గొన్నారు.

## 28వ వార్డులో మిషన్ భగీరథ పైపు లైన్ వెంటనే పునరుద్ధరించాలి..

**బెల్లంపల్లిలోని పార్కులలో సదుపాయాలు కల్పించాలి..**
**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన ఎంసిపిఐయు పార్టీ నాయకులు**




**బెల్లంపల్లి,మే21(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంసీపీఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ... బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ సగంలోనే ఆపివేయడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,పైప్ లైన్ కోసం ఇష్టం వచ్చినట్టుగా తవ్వి వదిలిపెట్టడంవల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని,ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి 28 వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా బెల్లంపల్లిలోని పార్కులలో ఆట వస్తువులు విరిగిపోయి అసౌకర్యాల గురవుతున్నారని,సౌకర్యాలు లేక చిన్నపిల్లలు, ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ను పునరుద్ధరించి పార్కులలో సౌకర్యాలు కల్పించాలని లేనిపక్షంలో ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..




**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** మండల పరిధిలో రజాక్ పల్లి గ్రామానికి చెందిన బాల మల్లవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీల కనకరాజు రూ.5 వేలతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రవి,శ్రీకాంత్,కనకరాజు,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు తీసుకురావడమే తన లక్ష్యం..

## ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి,మే21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు భూమన్న-మానసకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ మంజురు పత్రాలు అందచేసి ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ...గత 20 సంవత్సరాల నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ పేదలు సొంత ఇంటి కల కలగనే మిగిలిపోయిందని,గత ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలోనే నియోజకవర్గానికి 3500 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు.ప్రజలకు సొంత ఇల్లు ఉండడం కల అని అన్నారు.ఇంటి నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేసినందుకు చాల సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన డాక్టర్ మోహన్ నాయక్





**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చు రాజుపల్లి గ్రామానికి చెందిన జంగిటి స్వామి,అనారోగ్యంతో మరణించడం జరిగింది. అలాగే నందిగామ గ్రామానికి చెందిన నాగరాజు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఇరువురి కుటుంబాలను బుధవారం లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున రూ.10వేల తోపాటు 25 కేజీల బియ్యాన్ని అందించారు.అనంతరం నిజాంపేటకు చెందిన కొమ్మట రఘు,రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్, బాలకృష్ణ రమేష్, నరేందర్ నాయక్,శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ,ఆశయాలను కొనసాగించాలి





### ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి,మే21(సూర్యరేఖ)** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నవభారత నిర్మాత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి పరిచయం చేసిన సాంకేతిక పరిజ్ఞానమే దేశాన్ని రక్షణ కవచముల నేటికీ కాపాడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు,రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని వారి బాటలోనే క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేస్తే పార్టీ నుండి ఆ క్షణమే తొలగిస్తామని హెచ్చరించారు.తమ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో తాము వెనుకబడి ఉన్నామని, దాన్ని ఇకనుండి మెరుగుపరుచుకుంటామని తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి






### మందమాల పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,మే21 (సూర్యరేఖ)** రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నాచారం డివిజన్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందమాల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అతిపిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవిని అధిష్ఠించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయని తెలిపారు.ఆయన దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ,ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు,పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. అనంతరం వి.ఎస్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ. 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారు. ఆయన యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణారెడ్డి,రఘుపతి రెడ్డి,రామ్ రెడ్డి,ఎం.శ్రీనివాస్ రెడ్డి,టోపిక్ కన్న,చిలుకా నగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు,రామక్రిష్ణ, అజీమ్,సుధాకర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, ఫిరోజ్ ఈసుప్ ప్రవీణ్ ఈజామ్,మహిళా అధ్యక్షురాలు ఉమ,షినాజ్, శ్రీనివాస్ వెంకట్ రెడ్డి, నిజాం,క్రుపాకర్,కాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద వధువు వివాహానికి పుస్తె మట్టెల వితరణ..



**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన మంగళి విజయరవి,ల కుమార్తె రేణుక వివాహానికి బుధవారం గ్రామస్తుడు పంజా మహేందర్,పుస్తె మట్టెలను అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదలకు ఆర్థిక సహాయాలను అందించడం దేవుడిచ్చిన వరం అన్నారు.నిరుపేదల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ నసీరుద్దీన్,వై. వెంకటేశం,తీగల రాజేందర్ గౌడ్,పెద్దపైడి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం..

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్**



**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం భారతరత్న దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ,ల కుటుంబం దేశానికి ఎంతో సేవలందించిందని వారి ఆశ సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు,ముత్యాల మధుసూదన్ రెడ్డి,గరుగుల శ్రీనివాస్, లింగస్వామి,లాయర్ తాడెంవెంకటేష్ ఋషికేష్,అంజి రెడ్డి,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ వర్సిటీ దళిత ఉద్యోగులకు న్యాయం చేయడం పట్ల హర్షం..

**ఎస్సీ,ఎస్టీ టీచింగ్,నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.బాలాజీనాయక్**

**రాజేంద్రనగర్,మే21(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో దళిత సిబ్బందికి న్యాయం చేయడం సంతోషకరమైన విషయమని ఎస్సీ అండ్ ఎస్టీ టీచింగ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బాలాజీనాయక్ అన్నారు.ఈ మేరకు చొరవ చూపిన విసి అల్దాస్ జానయ్య,రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత పది సంవత్సరాల కాలంలో గిరిజన,దళిత వర్గాలకు సంబంధించిన బోధనేతర సిబ్బంది పదోన్నతుల విషయంలో జరిగిన అవకతవకలతో దళిత ఉద్యోగులు నష్టపోయారని అన్నారు.ఈ కారణంగా ఉన్నత పదవులు పొంది 2-4 సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న వారికి అన్యాయంగా క్రింది స్థాయికి మార్చి మనోవేదన గురి చేశారన్నారు.ఈ తప్పిదాన్ని ప్రస్తుత వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య,ప్రస్తుత రిజిస్ట్రార్ డాక్టర్ జిఇసిహెచ్ విద్యాసాగర్ గుర్తించి నిబంధనలకు అనుగుణంగా సరిచేసి రివర్షన్ కు గురై మనోవేదనకు చెందిన గిరిజన,దళిత వర్గాలుగా సంబంధించిన సిబ్బందికి న్యాయం చేకూర్చారన్నారు.

### కార్వాన్ విద్యుత్ సేక్షన్ పరిధిలో మారిన ఫ్యూజ్ ఆఫ్ కాల్ విద్యుత్ హేల్ప్ లైన్ నెంబర్లు..

**మెహిదీపట్నం,మే 21 (సూర్యరేఖ)** కార్వాన్ విద్యుత్ పరిధిలోని ప్రాంతంల కార్యాలయం ఫోన్ నంబర్లు మార్పులు జరిగాయని,నేటి నుండి మార్పు వర్తిస్తుందని కార్వాన్ సేక్షన్ ఎఇ రియాజ్ ఆహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ మార్పులను గుర్తుంచి,విద్యుత్ సేవలకు,ఫ్యూజ్ ఆఫ్ కాల్ కంపేంట్లకు క్రింది ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించాలని విద్యుత్ అధికారి సూచించారు.

**కొత్త ఫోన్ నెంబర్లు..**

కార్వాన్ ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఎఫ్.ఒ.సీ.
8712470882,ఏ.ఇ ఆపరేషన్ 8712470821,
ఏ.డి.ఇ కార్వాన్ ఆపరేషన్ సీతారాంబాగ్ 8712470816, డీ.ఇ.ఆపరేషన్ బేగం బజార్ 8712470815 ఫోన్ నంబర్లు మారాయని,ఈ మార్పును వినియోగదారులు గమనించి సహకరించాలని కార్వాన్ సేక్షన్ ఏ.ఇ రియాజ్ అహ్మద్ పేర్కోన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్




పాల్గొన్న కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావు, డిసి ఆంజనేయులు

**ఉప్పల్,మే21(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ వివేక్ నగర్,శాంతినగర్, ఇంద్రానగర్ ప్రాంతాల లో యుద్ధప్రాతి అధికంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చొరవతో రూ.1.40 లక్షలతో బాక్స్ డ్రైన్,సిసి రోడ్స్, వేయిస్తున్న సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు.ఈ సందర్భం గా పనులలో ఎలాంటి నాణ్యత లోపం లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఈ.ఈ.హరిలాల్,డి.ఈ నాగమణి,ఏఈ శ్వేతాశ్రీ డి.ఈ.చందన,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్,బిజెపి నాయకులు బండారు వెంకట్రావు,రేవు నరసింహ కురుమ,ఉలుగొండ నారాయణదాసు,అశోక రాజా,మురలీధర్ చారి, పడిగం నాగేష్ జగదీష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి.!




**మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి.!!**

**వాటర్ వర్క్స్ ఎండిని కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి,లు**

**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. అదేవిధంగా నియోజక వర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టాలన్నారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గంలోని కార్పొరేటర్ల తో కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో డ్రైనేజీ,మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్,కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు.సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి పండించిన పంట వానపాలు







**లారీలు రాక తిప్పలు పడుతున్న రైతన్నలు**

**నానిన వరి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని రైతన్నల వేడుకోలు**

**నిజాంపేట,మే21(సూర్యరేఖ)** రైతు ఆరుకాలం శ్రమించి పండించిన పంటకు లాభం లేకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం వానపాలు అవుతున్నాయన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో సొసైటీ వద్ద కొనుగోలు కేంద్రం వద్ద,రైతులు లారీల కోసం ఎదురుచూస్తున్నారు. రెండు,మూడు లారీలకు సరిపోడ ధాన్యం బస్తాలు.ఉన్నప్పటికీ ఆ ధాన్యం బస్తాలను రైస్ మిల్లులోకి తరలించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఈ అకాల వర్షాలు నేపథ్యంలో చేతికి వచ్చిన పంటను కండ్లముందే నీటిపాలు అవుతున్నాయని రైతన్నలు ఆవేదన గురవుతున్నారు.సొసైటీ నిర్వాహకులు,రైతులకు ఎలాంటి టార్పాలిలను అందివ్వడం లేదని,తమ వద్ద ఉన్న టర్పాలిన్ లు సరిపోవడంలేదన్నారు. సొసైటీ నిర్వాహకులు శరవేగంగా కొనుగోలు జరపాలని వేడుకుంటున్నారు.వానకి నానిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రోజుకు 20 రూపాయల చొప్పున తాటి పత్రిలు కిరాయి తెచ్చుకుంటున్నామని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



**ఉప్పల్ ,మే 21(సూర్యరేఖ)** మల్లాపూర్, హెచ్.బికాలనీలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరా గాంధీ కుటుంబం మొత్తం దేశానికి,దేశ ప్రజల సేవకే అంకితమైందన్నారు.రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కూడా రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీ ఇవ్వడం వల్లే సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్.బికాలనీ అధ్యక్షులు పోలపాక అంజయ్య,సీనియర్ నాయకులు బొంగోని ఉమేష్ గౌడ్,గడ్డం యాదగిరి, నెమలి అనిల్,ఉదేయ్,దంతురి రాజు, ఎం.బాల్ రాజ్,శ్రీనివాస్,శ్రవణ్,సురేష్,మనోహర్,సోమయ్య, అనిల్,శైలజ సోనీ,ఈర్షత్,భాను,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామంతాపూర్ లో ఘనంగా రాజీవ్ంధీ వర్ధంతి



**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని ఉప్పల్ ఏబ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళిగౌడ్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు.దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్,శ్రీకాంత్ యాదవ్, సంధ్యారాణి,రాజిరెడ్డి తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

## రాజీవ్ గాంధీ కిగణ నివాళి..



**కామారెడ్డి,మే21(సూర్య రేఖ)** కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని నిజాంసాగర్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌడుగుల శ్రీనివాస్,మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరజుద్దీన్, కౌన్సిలర్లు ఇమ్రాన్ లడ్డు,కాంగ్రెస్ నాయకులు పడియార్ కిరణ్,హతిక్ రవి,తదితరులు పాల్గొన్నారు

# రూ.39 లక్షలతో బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ పనులు





**కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్**

**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లో సుమారు రూ.39 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని,బ్యాంక్ కాలనీలోని సంక్షేమ సంఘం మొదటి అంతస్తు స్లాబ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తూ భవనాన్ని నిర్ణీత సమయంలో నిర్మించి కాలనీ అసోసియేషన్ సభ్యులకు అతి త్వరలో అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.ప్రతి కాలనీలో బస్తీలో సంక్షేమ సంఘాల బలోపేతం ఎంతో అవసరమని,ఈ సంక్షేమ సంఘాల ద్వారానే కాలనీలు అభివృద్ధికి దోహదపడతాయని, ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య సంక్షేమ సంఘాల వారధిగా నిలుస్తుంటారని తెలిపారు.వారి పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు.అదేవిధంగా జిహెచ్ఎంసి ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని,మా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క కాలనీ వాసులకి ఇలా పనులు చేస్తూ రుణం తీర్చుకుంటున్నామని తెలిపారు.చిల్కానగర్ డివిజన్లో సుమారు రూ.90 కోట్ల నిధులతో ఇప్పటివరకు అభివృద్ధి పనులు జరిగాయని,చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ముఖ్యంగా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీ.ఈ. వెన్నెల గౌడ్,ఏ.ఈ.రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్,శ్యామ్,బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎండీ.గఫూర్ మనోజ్, శ్రీనివాస్,సందీప్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు సన్మానించిన న్యాయవాది నల్లుల సంగీత





**బెల్లంపల్లి,మే 21 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాది నల్లుల సంగీత బుధవారం పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ...మోడీ క్యాంటిన్ సుమారుగా నాలుగు ఐదు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నామని నిరుపేదలకు సేవచేయడమే లక్షంగా ఈ మోడీ క్యాంటిన్ నడుపుతున్నమ్మన్నారు. గతం నుండి ఈనాటి వరకు మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేసన్నారు.ఈ మోడీ క్యాంటిన్ సేవ కార్యక్రమాలు ఈ ఒక్క బెల్లంపల్లి పట్టణానికే పరిమితం కాకుండా నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి విస్తరించేలాగా చేస్తామన్నారు.అలాగే బుధవారం స్థానిక పాత్రికేయులకు న్యాయవాది సంగీత శాలువాలతో సన్మాన కార్యక్రమం చేపట్టారు. పాత్రికేయులు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజానికానికి వరదులుగా పనిచేస్తున్నారన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనలను చేరదీసి వారు ప్రపంచానికి తెలియజేస్తున్నారన్నారు.అట్టి పాత్రికేయులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షులు దేశానికా.. గల్లికా.!

**బి.వెంకటేష్ యాదవ్..**

**మెహిదీపట్నం,మే21(సూర్యరేఖ)** ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం పరిధి జియగూడలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జియగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దేశ ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలు మోదీ 11 ఏళ్లలో 151 ఫారెన్ ట్రిప్స్ కు వెళ్లి,72 దేశాలు తిరిగి ఏం సాధించారని ప్రశ్నించడం చుస్తే మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షులు దేశానికా,గల్లికా అనే అనుమానం కలుగుతుందని అన్నారు.ప్రధాని మోదీ విధానాలతో అంతర్జాతీయంగా భారత్ ఏకాకిగా మారుతున్నట్లు కనిపిస్తోందని మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేయడం చుస్తే పాకిస్తాన్ కు నమ్మిన బంటులా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోదీ బలమైన నేత అని ప్రపంచ దేశాలు చెప్పు కుంటున్నాయని,పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడి ఆపరేషన్ సింధూర్ అనే పేరుకు సమాధానం కూడా మల్లికార్జున ఖర్గేకు తెలుసు అని ప్రశ్నించారు.ఏవరి మెప్పు కోసమో భారత దేశాన్ని,దేశ సైన్యాన్ని తక్కువ చేసి మల్లికార్జున ఖర్గే మాట్లాడుతున్నట్టు ఉందన్నాడు.



మల్లికార్జున ఖర్గే జనంలోకి వెళితే నిజాలు తెలుస్తాయని బి.వెంకటేష్ యాదవ్ అన్నారు.

### అబ్దుల్ సత్తార్ కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)** అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని రామంతాపూర్ ఇందిరానగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు.అబ్దుల్ సత్తార్ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే.దీంతో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,తోఫిక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్,నామ్ రాజీ రెడ్డి,బొక్క సురేష్,షాగా శ్రీధర్, భాస్కర్ జిల్లు, జంగయ్య,సతీష్ గౌడ్,లతో కలిసి బుధవారం అబ్దుల్ సత్తార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

### లాంఛనంగా ప్రారంభమైన మారుతి సుజుకి షోరూం..



**ముస్తాబాద్,మే21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మారుతి సుజుకి కార్ షో రూమ్ నూతనంగా వెలిసింది.బుధవారం కార్ షో రూముని గ్రాండ్ గా ప్రారంభించారు.అనంతరం కస్టమర్లకు నూతన కార్లను అందించడం జరిగిందని మేనేజర్ హరీష్ తెలిపారు.ఆల్ ఇండియా నం1 కంపెనీ అయిన మారుతి సుజుకి ముస్తాబాద్ లో ప్రారంభించడం హర్షనీయమని అన్నాడు.మండల కస్టమర్ లు మా కంపెనీ సర్వీస్ ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో మారుతి సుజుకి షో రూమ్ మేనేజర్ హరీష్ కుమార్,నవీన్ రెడ్డి,హరీష్ రెడ్డి,మహేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**జన్నారం,మే 21(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకుడు ముజాఫర్ అలీ,మౌలానా,కాంగ్రెస్ మండల మహిళా నాయకురాలు లక్ష్మి,జన్నారం మాజీ ఉపసర్పంచ్ అజహార్, మండల ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

### నేలపై పిడుగు పడి భయబ్రాంతులకు గురైన స్థానికులు




**ఆదిలాబాద్ జిల్లా,మే21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది.ఈ వర్షానికి జన్నారం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో మైదాన ప్రాంతంలో పిడుగు పడి 14 సెకండ్ల పాటు ఆ పిడుగు వెలుతురు అలాగే నిలకడగా ఉండిపోయింది.దీనిని గమనించిన చుట్టుపక్కల ప్రజలు భయబ్రాంతులకు గురైనారు.ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకపోయినా మైదాన ప్రాంతంలో పడిన పిడుగు చుట్టుపక్కల వారికి భయబ్రాంతులకు గురిచేసింది. నేలపై పడిన పిడుగు ఒక బల్బు వెలుగుతున్నట్టుగా కొన్ని సెకండ్ల వరకు అక్కడే వెలుతురు కనిపించినట్టు స్థానికులు తెలుపుతున్నారు.

# కెఏపాల్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**మే 24 జింఖానా గ్రౌండ్ లో నిర్వహించే నకిలీ గ్లోబల్ పీస్ ప్రేయర్ రద్దు చేసి శాంతి భద్రతలను కాపాడాలి..**
**భారత క్రిస్టియన్ కౌన్సిల్ చైర్మన్..**
**బిషప్ భాస్కర్ ముల్కల**

**హైదరాబాద్,మే 21(సూర్యరేఖ)** గ్లోబల్ పీస్ ప్రేయర్ పేరుతో క్రైస్తవులను 24వ తేదీన జింఖాన గ్రౌండ్ కు పిలిపించి ప్రవీణ్ ప్రగడాల మృతికి నిరసన కార్యక్రమంగా పేర్కొంటూ"తెలంగాణ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు" కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా క్రైస్తవులను రెచ్చగొట్టి తన ప్రజా శాంతి పార్టీలో చేర్చుకుని,సెక్యులర్ క్రిస్టియన్ ఓటు బ్యాంకు కాంగ్రెస్ కు దూరం చేసి, పరోక్షంగా బిజెపి పార్టీకి లబ్ధి చేసేందుకు కేఏ గ్లోబల్ పీస్ ప్రేయర్ పేరుతో పాల్ కుట్రలు చేస్తున్నాడు.197 దేశాల్లో ప్రపంచ శాంతి కొరకు ప్రార్థనలు జరుగుతున్నాయని అబద్ధం చెప్పి కేవలం హైదరాబాద్ లోని ఇండిపెండెంట్ పాస్టర్లకు రూ.500, రూ.1000 ఇచ్చి మీటింగ్లకు జనాలను తీసుకురావాలని పాస్టర్లకు అందరికీ అమెరికా పాస్పోర్టు వీసాలు ఇప్పిస్తానని,తనకు రద్దు అయిన ఫారిన్ ఫండ్,మీ అకౌంట్లో వేసి,మీ అందరిని కోటీశ్వరులు చేస్తానని బూటకపు మాటలు చెప్పి ప్రజాశాంతి పేరు పార్టీలో అందరూ సభ్యత్వం తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు.గతంలో కూడా దళిత క్రైస్తవ యువకులకు విద్యార్థులకు జాబ్ వీసాలు ఇప్పిస్తానని,ఇదే జింఖానా గ్రౌండ్లో గ్లోబల్ పీస్ ప్రేయర్ పేరుతో,మీటింగ్ ఏర్పాటు చేశాడు. మీటింగ్ కు ఎవ్వరు కూడా విదేశీ క్రైస్తవ మిషనరీలు రాలేదు. సభ అనంతరం ఒక్కరికీ కూడా పాస్పోర్ట్ ఇప్పియ్యలేదు.కెఏపాల్ తన వివాదాస్పద కామెంట్లతో రష్యా ఉక్రెయిన్ యుద్ధం నేనే ఆపాను, ఇండియా,పాకిస్తాన్ యుద్ధం ట్రంప్ తో మాట్లాడి నేనే నిలిపివేసానని పిచ్చి పిచ్చిగా మాట్లాడుతూ, ప్రజలను క్రైస్తవులను గందరగోళానికి గురి చేస్తున్నారు. ప్రపంచంలో 197 దేశాల అధ్యక్షులతో మాట్లాడుతానని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ,అమిత్ షాతో మాట్లాడుతానని ప్రతి కాంట్రవర్సీ విషయాన్ని తన ప్రమేయం లేకున్నా, తన అవసరం లేకున్నా ఆ విషయాల్లోకి వెళ్లి మీడియాతో మాట్లాడి పబ్లిసిటీ పిచ్చితో ఉండే కె పాల్ ను ప్రజలు ఎవరు నమ్మట్లేదని తెలిపారు.ఇప్పుడు కొత్తవేషం గ్లోబల్ పీస్ ప్రేయర్ పేరుతో వేస్తున్నాడు,కావున తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు ప్రవీణ్ ప్రగడాల మరణానికి సంతాపం, న్యాయం జరగాలని జింకన గ్రౌండ్ కు వచ్చే వారిని కేఏపాల్ రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విగాథం కల్పించి మత గర్జనలు సృష్టించే ప్రమాదం ఉన్నందున వెంటనే అమీర్ పేట్ లోని చేపల ఆఫీసులో జరుగుతున్న గ్లోబల్ పీస్ ప్రేయర్ ఏర్పాట్లను నిలిపివేసి ఆఫీసును ఫీల్ చేసి 24న మీటింగ్ కు అనుమతి ఇవ్వకూడదని తెలిపారు. భారత్ క్రిస్టియన్ కౌన్సిల్ విషప్ ముల్కల బుధవారం తెలంగాణ రాష్ట్ర డిజిపి కమిషనర్, మైనార్టీ సెక్రటరీ చీఫ్ సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు.




## సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ..

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి**



**రాజేంద్రనగర్,మే21(సూర్యరేఖ)** సాంకేతిక విప్లవానికి నాంది పలికి ఆర్థిక రంగాలలో భారత్ ను బలమైన దేశంగా నిలిపిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కుమారి అబ్బేసి సదాలక్ష్మి అన్నారు.బుధవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మైలార్ దేవులపల్లి డివిజన్ పాత ఉడంగడ్డ బస్తీలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుమారి అబ్బేసి సదాలక్ష్మి మాట్లాడుతూ...దేశాభివృద్ధిలో స్వర్గీయ రాజీవ్ గాంధీ పాత్ర మరువలేనిదని కొనియాడారు.ఓటు హక్కును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఓటు హక్కు కల్పించారని,ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో 21వ శతాబ్దంవైపు దేశాన్ని నడిపించారని గుర్తుచేసుకున్నారు.దేశంలో పేదరికాన్ని రూపుమాపి సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. యువతలో శక్తివంతమైన మార్పును ఆకాంక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలికారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాధా,లింగమ్మ,జోతి, చంద్రకళ,శేరీనా,చాందిని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం..

**ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు..**
**ఉప్పల్ సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు..**
**తాహసిల్దార్ వాణిరెడ్డి**




**ఉప్పల్,మే 21(సూర్యరేఖ)** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ తాహసిల్దార్ టి.వాణిరెడ్డి పేర్కొన్నారు,ఉప్పల్ తాహసిల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్ జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,అలివేలు ఇతర అధికారులు బుధవారం ఉప్పల్ మండల పరిధిలోని హైకోర్టు కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది.ఉప్పల్ లోని హైకోర్టు కాలనీ లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుంబిగించింది. బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప్పల్ తహసిల్దార్ వాణి రెడ్డి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీ

**కామారెడ్డి,మే21(సూర్య రేఖ)** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కామారెడ్డి పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ తెలిపారు.కామారెడ్డి పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎస్.నితిన్ కార్యదర్శిగా కె.రాహుల్,ఉపాధ్యక్షులుగా నవీన్,సాయి,తేజ సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్,సాయి ప్రకాష్ గౌడ్ కమిటీ సభ్యులుగా జ్ఞానేశ్వర్ అశోక్,మహేష్,సన్నీ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ..కామారెడ్డి పట్టణంలో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

## ఘనంగా సినీయర్ డైనమిక్ లీడర్ గుర్రం శివశంకర్ జన్మదిన వేడుకలు





**మెహిదీపట్నం,మే 21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి,సినీయర్ డైనమిక్ లీడర్ గుర్రం శివశంకర్ జన్మదిన వేడుకలు భాజపా అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా జరిగియి.భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ టాకుర్ అమర్ సింగ్,యువ నాయకులు యోగి రాజ్,లు సీనియర్ నాయకులు గుర్రం శివశంకర్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్పల్లి నర్సిములు,మాణిక్ ప్రభు,సుభాష్ వాక్ మారే,రమేష్ చౌక్లే, తులసీదాస్,సతీష్ బిట్ల,ప్రేమ్ కుమార్,జిల్లాల వెంకటేష్ యాదవ్,జగన్నాధప్ప,రాజేందర్ దిగాన్ మనిష్ జెన్,ఆకాష్ సింగ్,ప్రణయ్ కుమార్ లక్ష్మీనారాయణ,సంతోష్,దోర్తుల నరేష్,సూరజ్ బిట్ల,సాయికిరణ,సేవాదళ్ సభ్యులు గొడబోయిన శంకర్,గుడ మనీ చంద్రకాంత్,వివేక్ సింగ్ తేజ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఘనంగా సినీయర్ డైనమిక్ లీడర్ గుర్రం శివశంకర్ జన్మదిన వేడుకలు





**మెహిదీపట్నం,మే 21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ పార్టీ అనుబంధ ఓబిసి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి,సినీయర్ డైనమిక్ లీడర్ గుర్రం శివశంకర్ జన్మదిన వేడుకలు భాజపా అభివృద్ధి కార్యాలయంలో ఘనంగా జరిగియి.భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ టాకుర్ అమర్ సింగ్,యువ నాయకులు యోగి రాజ్,లు సీనియర్ నాయకులు గుర్రం శివశంకర్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దర్పల్లి నర్సిములు,మాణిక్ ప్రభు సుభాష్ వాక్ మారే, రమేష్ చౌక్లే, తులసీదాస్ సతీష్ బిట్ల,ప్రేమ్ కుమార్,జిల్లాల వెంకటేష్ యాదవ్ జగన్నాధప్ప రాజేందర్ దిగాన్ మనిష్ జెన్,ఆకాష్ సింగ్ ప్రణయ్ కుమార్ లక్ష్మీనారాయణ సంతోష్,దోర్తుల నరేష్,సూరజ్ బిట్ల సాయికిరణ సేవాదళ్ సభ్యులు గొడబోయిన శంకర్,గుడ మనీ చంద్రకాంత్,వివేక్ సింగ్ తేజ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**చేగుంట,మే21(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని వడియారంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మంద్రు సుధాకర్ కూతురు హారిక,నవీన్ కుమార్,వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం గణేష్,రవికుమార్,దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ చిలకమర్రి గోవింద్ కృష్ణ,ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు, సీనియర్ నాయకులు చింతాల భూపాల్,మాజీ జెడ్పిటిసి కరణం పాండు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,మే21(సూర్య రేఖ)** ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నియోజకవర్గం పరిధిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు చొరవ చూపుతున్నానని ఆయన వివరించారు.బుధవారం 200 మంది మైనారిటీ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపుతున్నానని అన్నారు.ప్రజల సంక్షేమమే ప్రధాన ఉద్దేశంగా పనిచేస్తున్నానని ఇందుకు ప్రభుత్వం పూర్తి సహాయ,సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఏ సమస్య ఎదుర్కొన్న తన దృష్టికి తేవాలని,వాటి పరిష్కారానికి చొరవ చూపుతానని అన్నారు. స్థానికంగా మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్లను అందించి వారికి జీవన ఉపాధిని కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ సేవలో ఉత్తమ జిల్లాగా మెదక్ ఎంపిక





**రాష్ట్రంలోనే ఉత్తమ పోలీస్ స్టేషన్ గా నర్సాపూర్**

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్,మే21(సూర్యరేఖ):** పోలీసుల పనితీరు ,పోలీసులపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ జనవరి 9 న క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ను రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.జనవరి నుండి ఇప్పటివరకు ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా అన్ని జిల్లాలకు ర్యాంక్ ను పొందుపరచడం జరిగింది. జిల్లాలో మెదక్ జిల్లా మొదటి స్థానం ఎంపీక కావడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.బుధవారం డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్టిఫికేషన్ కార్యక్రమంలో మెదక్ జిల్లా నుండి అదనపు ఎస్పీ మహేందర్,రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకోవడం జరిగిందని అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో రాష్ట్రంలోనే 10 ఉత్తమ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లాకు చెందిన రెండు పోలీస్ స్టేషన్లు ఉండడం మెదక్ జిల్లా పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలకు నిదర్శనమని అన్నారు.అందులో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కు మొదటి స్థానం,తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు 4వ స్థానం పొందడం జరిగింది ఆయా పోలీస్ స్టేషనులకు చెందిన ఎస్ హెచ్ ఓ లు నర్సాపూర్ ఎసై లింగం,తూప్రాన్ ఎసై శివానందం సర్టిఫికెట్ను రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది.అదేవిధంగా ఫోక్సో కేసులలో గా ఉండి 60 రోజుల లోపే ఎక్కువగా చార్జ్ షీట్లను వేసినందుకు గాను తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి,రాష్ట్రంలోనే రెండో స్థానం పొంది అడిషనల్ డీజీపీ అనిల్ కుమార్ చేతుల మీదగా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది.

## దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలుస్తుండటంతో మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఈరోజు ఉదయం 9 గంటల 28 నిముషాలకు సెన్సెక్స్ 159 పాయింట్ల లాభంతో 81,345 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 43 పాయింట్ల లాభంతో 24,727 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో %ా%. సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, హెచ్‌యూఎల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, బజాజ్‌ఫిన్‌సర్వ్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్‌ఎం, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండిస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66.39 డాలర్ల వద్ద.. బంగారం ఔన్సు 3,307 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. అయితే అమెరికా మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ 500.. 0.39 శాతం, డోజోన్స్ 0.27 శాతం, నాస్‌డాక్ 0.38 శాతం మేర నష్టపోయాయి. ఆసియా-పసిఫిక్ మార్కెట్లు నేడు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. ఆస్ట్రేలియన్ ఏఎస్‌ఎక్స్ 0.69 శాతం, షాంఘై 0.38 శాతం, హాంగ్‌సెంగ్ 0.70 శాతం లాభంతో కదలాడుతున్నాయి. ఇక జపాన్ నిక్కీ మాత్రం 0.10 శాతం నష్టంతో కదలాడుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.10,016 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.6,738 కోట్ల షేర్లును కొనుగోలు చేశారు.

## కాళేశ్వరం సరస్వతి పుష్కరాలలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్







**బెల్లంపల్లి,మే21(సూర్యరేఖ)** భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని గోదావరి,ప్రాణహిత నదుల అంతర్వాహిని సరస్వతీ నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవి మహా సరస్వతి అమ్మ వారి ప్రత్యేక పూజలలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు భారతదేశ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,అమ్మవారిని కోరుతున్నానని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి క్రింద పడి గీత కార్మికుడు మృతి




**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే21(సూర్యరేఖ):** తాటి చెట్టుపై నుంచి క్రింద పడి మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కొండాపూర్ గ్రామానికి చెందిన పెద్దూరి బలరాం(50) కొండాపూర్ గ్రామ శివారులోని యాపాకాయల మైసయ్య పొలం వద్ద తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి తాటి చుట్టూ మీది నుండి కింద పడి మృతి చెందాడని మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ ప్రారంభించినామని,ముస్తాబాద్ హెడ్ కానిస్టేబుల్ భూమయ్య తెలిపారు.

## రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయడమే మా లక్ష్యం





**శివ్వంపేట,మే21 (సూర్య రేఖ)** శివంపేట మండల కేంద్రంలో అకాల వర్షం కారణంగా వడ్లు తడవడం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని కేంద్రంలో ఉన్న లేబర్ కాకుండా వేరే కేంద్రంలో ఉన్న లేబర్ ను కూడా తీసుకవచ్చి శివంపేట కేంద్రంలో ధాన్యని నింపిస్తున్న శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,సీఈఓ మధు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తెక్కిస్తారు... మైమరిపిస్తారు..దోచేస్తారు..

**విజయవాడ :** అమ్మాయిలతో మాట్లాడాలంటే భయమా? వెంటనే మీ పిరికితనాన్ని పక్కనపెట్టేయండి.. ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని.. మీకు నచ్చిన అమ్మాయిలతో చాటింగ్ చేసేయండి.. అంటూ.. మత్తుగా అందమైన అమ్మాయిలు మాటలు చెబుతారు. ఆ మాయమాటల వలలో పడి ఎందో విద్యార్థులు, ఉద్యోగులు జేబులు గుల్ల చేసుకుంటున్నారు. మత్తెప్రేమగా మాటలు కలపుతారు. నెమ్మదిగా డేటింగ్‌కి పిలుస్తారు. చివరికి చీటింగ్ చేస్తారు. మోసాలే లక్ష్యంగా యాప్‌లోని మహిళలు, నిర్వాహకులు మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల నిలువుదోపిడీకి గురై యువకులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు ఉన్నాయి. ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులు, చదువుకునే విద్యార్థులే వీరి టార్గెట్. ఖాళీగా ఉన్నాం కదా... బోర్ కొడుతుందనో.. సరదాగా చాటింగ్‌కు దిగారా? ఇక అంతే సంగతులు. ఒక్కసారి వారి మాయలో పడితే.. రకరకాలుగా టార్చర్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. వైజాగ్‌కు చెందిన ఓ ఇంజనీర్‌కు డేటింగ్ యాప్‌లో ఓ మహిళ పరిచమైంది. తనది హైదరాబాద్ అని పరిచయం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరు వీడియో కాల్ వరకు వచ్చారు. అన్నింటినీ ఆమె తన ఫోన్లో రికార్డు చేసింది. ఇక బెదిరింపులకు దిగింది. బంధువులు, స్నేహితులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో ఆ వీడియోలు పెడతానని బెదిరించి.. అతని నుంచి ఏకంగా రూ.28 లక్షలు వసూలు చేసింది.ప్రస్తుతం అనేక రకాల చాటింగ్, డేటింగ్ యాప్‌లు మార్కెట్లో ఉన్నాయి. మెసేజ్‌లకు నగదు చెల్లిస్తే.. కొంత సమయం వరకు అమ్మాయిలు చాటింగ్ చేస్తారు. సమయం అయిపోయన తర్వాత అందులో డబ్బులు పెట్టి కాయిన్స్ కొనాల్సి ఉంటుంది. అలా కాయిన్స్ కొంటే.. మెసేజ్ చాటింగ్, వీడియో చాటింగ్ ఇలా వివిధ రకాలుగా ఆప్షన్స్ వస్తాయి. ఇక్కడి నుంచి డబ్బులు కాజేయడం ప్రారంభమవుతుంది. యాప్ నిర్వాహకులు అమ్మాయిలను నియమించుకొని.. జీతం తోపాటు వారికి కస్టమర్ నుంచి వచ్చిన డబ్బులో కమిషన్ కూడా ఇస్తున్నారు. ఇలా పెద్దఎత్తున చాటింగ్, డేటింగ్ పేరుతో మాఫియా నడుపుతున్నారు.యాప్‌లో వీడియో కాల్ చేయాలని యువతులు, మహిళలు రెచ్చగొడతారు. వారు చెప్పినట్లు చేసిన అనేక మంది ఉద్యోగులు, విద్యార్థులు జీవితం నాశనం చేసుకున్నారు. గతేడాది కృష్ణా జిల్లాకు చెందిన ఓ ఎంపీడీవో.. ఇలానే ఓ వీడియో చాట్ చేశారు. దాన్ని రికార్డు చేసుకున్న ఆ మహిళ.. ఎంపీడీవోను బెదిరించింది. రూ.20 లక్షల వరకు వసూలు చేసింది. అయినా వదిలిపెట్టలేదు. వీడియోలు ఉన్నతాధికారులకు పంపుతానని బెదిరింపులకు పాల్పడగా.. చివరికి ఆ ఎంపీడీవో ఆత్మహత్య చేసుకున్నారు.పని ఒత్తిడిలో ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వర్క్ ఫ్రం హోం చేసేవారు, విద్యార్థులు.. 22 నుంచి 35 ఏళ్ల వయసున్నవారే వీరి లక్ష్యం. ఒంటరిగా పీలవుతున్నారా? లైఫ్‌లో ఎంజాయ్‌మెంట్ కోరుకుంటున్నారా.. అంటూ తమవైపు లాగుతారు. హైదరాబాద్‌కు చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి.. ఓ డేటింగ్ యాప్‌లో ఓ యువతి పరిచయం అయింది. తాను వైద్యురాలినని, విదేశాల్లో ఉంటున్నానని మాట కలిపింది. ట్రేడింగ్‌లో డబ్బులు పెడితే.. బాగా రిటర్న్ వస్తాయని నమ్మబలికింది. అలా అతని నుంచి తనకు తెలిసిన ఖాతాకు రూ.45 లక్షలు ట్రాన్స్‌ఫర్ యించుకుంది. ఆ తర్వాత ముఖం చాటేసింది. మోసపోయానని గుర్తించిన ఆ టెక్కీ.. పోలీసులను ఆశ్రయించారు.విజయవాడకు చెందిన శేఖర్ అనే స్టూడెంట్‌కు.. యాప్‌లో ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పబ్ వరకు వెళ్లింది. ఒకరోజు పబ్‌కు తీసుకెళ్లి.. అన్నీ ఖరీదైన వాటిని ఆర్డర్ చేసింది సదరు యువతి. రూ.20. నుంచి రూ.30 వేల వరకు శేఖర్‌తో ఖర్చుచేయించింది. అయితే.. అప్పటికే ఆ పబ్ నిర్వాహకులతో ఒప్పందం చేసుకున్న యువతి.. కమీషన్ తీసుకుందని.. శేఖర్‌కు తెలిసింది. దీంతో అతను పోలీసులను ఆశ్రయించాడు. ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్



భారత ఆర్థిక వ్యవస్థ ఓరెంజ్‌లో దూసుకుపోతోంది అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది.భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో వి5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి వి7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్ నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. జీడీపీ విషయంలో ప్రపంచ అగ్ర దేశాలను వెనక్కినెడుతోంది. భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతుండడం, యువ జనాభా, పట్టణ ఆదాయాలు పెరగడంతో భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా వృద్ధి చెందుతోంది. ఇప్పటికే భారతదేశం ప్రపంచంలోని 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన విషయం తెలిసిందే.అయితే 2030 నాటికి భారత్ మరింత బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగనుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ ఈ విషయాన్ని తెలిపింది. 2030 నాటికి 7.3 లక్షల కోట్ల డాలర్ల జీడీపీతో ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగనుందని తెలిపింది. జపాన్‌ను వెనక్కి నెట్టడం ద్వారా ఆసియాలో అదిపెద్ద రెండో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ తన తాజా పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ తన నివేదికలో తెలిపింది. ఇదిలా ఉంటే 2021, 2022లో వేగవంతమైన ఆర్థిక వృద్ధి తర్వాత, భారత ఆర్థిక వ్యవస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో బలమైన వృద్ధిని చూపుతూనే ఉంది. ాడఖ గ్లోబల్ ఇండియా మ్యానుఫ్యాక్చరింగ్ అంచనా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ 6.2 నుంచి 6,3 శాతం పెరగనుందని చెబుతోంది. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతంగా ఉంది. ఈ లెక్కన ఆర్థిక వ్యవస్థ ఇలాగే వృద్ధిలో కొనసాగితే.. భారత్ రెండో స్థానంలోకి రావడం ఖాయంగా తెలుస్తోంది. దేశీయంగా డిమాండ్‌లో బలమైన వృద్ధి కనిపిస్తుండడం సానుకూల అంశమని ఎస్ అండ్ పీ చెబుతోంది.ఇదిలా ఉంటే ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగల దేశంగా అమెరికా అగ్ర స్థానంలో ఉన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉండగా, మూడో స్థానంలో జపాన్ ఉంది. అయితే ప్రస్తుతం భారత్‌లో కనిపిస్తున్న వృద్ధి ఇలాగే కొనసాగితే 2030 నాటికి భారతదేశ జీడీపీ జర్మనీని అధిగమిస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 2039 నాటికి భారత్‌లో 110 కోట్ల మంది భారతీయులకు ఇంటర్‌నెట్ లభించనుందని, 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి రాకవడంతో దేశంలో ఇ-కామర్స్ గణనీయంగా 4జీ నుంచి 5జీ సాంకేతికతకు మారడంతో ఇ-కామర్స్ గణనీయంగా వృద్ధి చెందనుంది.

# ఏసీ కంప్రెసరే కారణం...
# తేల్చి చెప్పిన ప్రాథమిక నివేదిక



హైదరాబాద్: హైదరాబాద్ చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మె?త్తం 17 మంది మృతి చెందారు. ఈ దుర్ఘటన పాతబస్తీలో తీవ్ర విషాదాన్ని నింపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని ప్రాథమికంగా అంచనా వేసినా.. తాజాగా ప్రమాదానికి గల కారణాన్ని అధికారులు తేల్చారు. ఏసీ కంప్రెసర్ పేలి పోవటం వల్లే మంటలు చెలరేగాయని అన్నారు. ఆ తర్వాత మంటలు క్షణాల్లోనే వ్యాపించినట్లు చెప్పారుచెక్కతో చేసిన మెట్లు, విద్యుత్ మీటర్ బోర్డు, పార్కింగ్‌లో నిలిపి ఉంచిన వాహనాల సీటు కవర్లు, పెట్రోల్ ట్యాంక్ బ్లాస్ట్ కవటం వంటివి క్షణాల్లోనే జరిగిపోయాయని చెప్పారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో నగల దుకాణం ఉండగా.. రెండో అంతస్తులో ఉన్న ఇంట్లో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుందని అన్నారు. మె?త్తం 10 గదులకు గాను.. 8 గదుల్లో ఏసీలు ఉన్నట్లు చెప్పారు. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండాకాలంలో ఏసీలను విపరీతంగా వాడడం, కంప్రెసర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెసర్ పేలినట్లు అధికారులు వెల్లడించారు. జీ+2 ఇంట్లో కింది అంతస్తులో ముత్యాల దుకాణం ఉంది. రెండో అంతస్తులో ప్రహ్లాద్ కుటుంబం నివాసం ఉంటుంది. మొత్తం 10 గదులు ఉన్నాయి. 7 గదుల్లో ఏసీలు ఉన్నాయి. ఆ ఇంటికి సరైన వెంటిలేషన్ లేకపోవటంతో ఏసీల వినియోగం పెరిగిందని.. ఎండా కాలంలో ఏసీలను విపరీతంగా వాడటం, కంప్రెషర్లు సైతం ఇరుకు సందులోనే బిగించటంతో వాటిపై ఒత్తిడి పెరిగి కంప్రెషర్ పేలినట్లు అధికారులు వివరించారు.ఇక ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ దుర్ఘటనను సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్, అగ్నిమాపక శాఖ డీజీ, టీఎస్ఎస్‌పీడీసీఎల్‌కు హెచ్ఆర్సీ నోటీసులు జారీ చేసింది. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి నివేదికను జూన్ 30వ తేదీలోగా సమర్పించాలని ఆదేశించింది. కాగా, హైదరాబాద్ నగరంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాల్లో ఇంత మంది మరణించటం ఇదే తొలిసారి. ఈ విషాదకర ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించాయి.

## వేములవాడ రాజన్న గుడి చెరువులో మృతదేహాలు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మే21(సూర్యరేఖ)** వేములవాడ రాజన్న గుడి చెరువులో గుర్తు తెలియని మృత దేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి.సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృత దేహాలు చాలా వరకు పడైపోయినట్లు తెలుస్తోంది.గతములో కూడా పలు మృతదేహాలు గుడిచెరువులో లభ్యమైనట్లు స్థానికులు వెల్లడించారు.

## రేవంత్ కాళ్లకు మొక్కిన ఐఏఎస్
## సీఎస్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అచ్చంపేటలో పర్యటించారు. అక్కడ ఓ సభలో ప్రసంగించారు. ఆ సమయంలో ఐఏఎస్ అధికారి డా. ఎ. శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఈ ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అచ్చంపేటలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓ ప్రభుత్వ ఆయన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్ననగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పని చేస్తున్న ఐఏఎస్ ఏ.శరత్ ఆయన కాళ్లు మొక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇక్కడ ఐఏఎస్ కాళ్లు మొక్కిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గమనించనట్టు తెలుస్తోంది. కానీ సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారిపై ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.ఐఏఎస్ అధికారి శరత్ వ్యవహారం వివాదాస్పదం అయింది. దీంతో తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు సీరియస్ అయ్యారు. ప్రభుత్వ అధికారులందరికీ కీలక సూచనలు చేస్తూ సర్క్యులర్ పంపించారు. ప్రభుత్వ సమావేశాల్లో కానీ.. ప్రజా సమావేశాల్లో కానీ అధికారులు ఎవరూ అనుచితంగా ప్రవర్తించవద్దని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరారు. 1968 ఏఐఎస్ రూల్స్ కు అనుగుమంగా మసలుకోవాలన్నారు. అధికారుల ప్రవర్తన ప్రజల్లో నమ్మకం పెరిగేలా ఉండాలి కానీ.. తగ్గేలా ..నవ్వుల పాలయ్యేలా ఉండకూడదన్నారు. ఏఎస్ అధికారులు రాజకీయ నాయకులతో ఉన్నపుడు బాధ్యతగా వ్యవరించాలి అంటూ తెలంగాణ సీఎస్ రామకృష్ణ మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులు ఆల్ ఇండియా సర్వీసెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించకూడదని.. ప్రజా సమావేశాల్లో పాల్గొన్నప్పుడు అనుచిత ప్రవర్తన మానుకోవాలని అన్నారు. ఐఏఎస్ అధికారులే ఇలా ప్రవర్తిస్తే ప్రజల్లో అధికారుల పట్ల ఉన్న నమ్మకం తగ్గుతుందని ప్రభుత్వం హెచ్చరించింది. అధికారి ఎల్లప్పుడు పరిపూర్ణ నిజాయితీతో ఉండాలని సూచించింది.
ఇకపై ఇలాంటి చర్యలు జరిగే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పింది. ఐఏఎస్ అధికారుల అనుచిత ప్రవర్తనపై క్రమశిక్షణ చర్యలు తప్పవని..ప్రజల్లో గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే అధికారుల తీరు మారాలని సీఎస్ చాలా గట్టిగా చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా 1964 తెలంగాణ సివిల్ సర్వీసెస్ రూల్స్ అతిక్రమించొద్దు అని ఆదేశాలు జారీ చేసింది. గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ .. కలెక్టర్ల కార్యాలయాలను ప్రారంభించడానికి వెళ్లినప్పుడల్లా అక్కడి అధికారులు కేసీఆర్ కాళ్లకు మొక్కేవారు. ఐఏఎస్ అధికారులు పూర్తి స్థాయిలో గౌరవాన్ని కోల్పోతున్నారన్న విమర్శలు అప్పట్లో వచ్చేవి. అయితే ఇలా చేయవద్దని అప్పట్లో ప్రబుత్వం కానీ.. ఇంకెవరూ కానీ ఆదేశించలేదు. కానీ ఇప్పుడు మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఐఏఎస్ శరత్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి.. అధికారులంతా రూల్స్ పాటించేలా చూడాలని.. సీఎస్ కు సూచించినట్లుగా తెలుస్తోంది. అందుకే సీఎస్ ప్రత్యేకంగా అధికారులకు సందేశం పంపారని అంటున్నారు.

## ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మెప్మాలు

**మహబూబ్ నగర్ :** మెప్మా పరిధిలోని సహాయక సంఘాల్లో అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.మున్సిపాలిటీల పరిధిలో ఉం డే పొదుపు సహాయక సంఘాల సభ్యుల లె క్కలు పద్దులు చూసేందుకు ప్రభుత్వం ఆర్పీలు ( రిసోర్స్ పర్సన్లు) ఏర్పాటు చేసిం ది. ఆర్పీలు మహిళా సంఘాల సభ్యులకు లోన్లు అందజేయాల్సి ఉన్నది.అయితే ఆర్పీ లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. 50వేల రు ణాలు ఇవ్వాల్సిన చోట లక్ష రూపాయల వరకు కూడా ఇ చ్చి తాము ఆ డిందే ఆట పా డింది పాటగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే మహబూబ్నగర్లో పలువురు ఆర్పీ లపై ప్రజావాణిలో ఫిర్యాదులు సైతం చేయడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో 135 మంది ఆర్పీలు ఉన్నారు. ఇలా ఉ మ్మడి పాలమూరు జిల్లాలో 451 మంది పైగా ఆర్పీలు ఉన్నారు.పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భా గంగా మహిళా సంఘాల కు వడ్డీలేని రుణా లు ఇవ్వడం కోసం ఏర్పాటు చేసిన మెప్మ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వం భాదేపల్లి లో 23 మంది ఆర్.పి లను నియమించినది. మహిళా సంఘాల కు బ్యాంక్ ల ద్వారా రుణాలు ఇప్పించేపనికి ఈ సదరు ఆ ర్.పి లు లోన్లు ఇప్పించి లంచవతారం ఎత్తుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా యి.నిరుపేదలైన మహిళలు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్.పి ల ద్వా రా రుణాలు మంజూరు చేయాలని వాళ్ల ఇండ్ల చుట్టూ తిరుగుతూ ఉంటే లక్షకు రూ.2 నుంచి 5000 వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలా కాకుండా మొత్తం గా కో టి రూపాయల లోన్ కు ఒక రేట్ ఫిక్స్ చేసి డబ్బు వసూలు చేస్తున్నట్లు మహి ళా సభ్యులు ఆరోపిస్తున్నారు. మహిళా సాధికారత కో సం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెప్మా ఉద్దే శం నీరుగారిపోయింది.ఆర్. పి లకు నెల కు6000 జీతం తోపాటు 1500 గౌరవ వేతనంగా మహిళా సంఘాల నుండి తీసుంటూనే ఇలా చేయడంపై మహి ళా సంఘాల సభ్యులు దుమ్మెత్తి పోస్తున్నారు. కోట్ల రూపాయల మహిళా సంఘా లకు ఇప్పించే రుణాల కోసం లంచాలు లాగుతున్నారు.ఇదే విషయమై ఆర్పీలపై టౌన్ కోఆర్డినేటర్లు జిల్లా కో ఆర్డినేటర్లకు ఫిర్యాదు చేసిన ఫలితం అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినా ఈ ఆర్పిలపని తీరు మారడం లేద ని మహిళా పొదుపు సంఘాలు మండి పడుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డదారులు తొక్కుతున్న ఆర్పీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం :** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదే శంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది.వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.




# కిరాతగా మోహన్ లాల్.. స్పెషల్ గ్లింప్స్ అదిరింది!

మోహన్‌లాల్ పుట్టినరోజు (మే 21) సందర్భంగా 'కన్నప్ప' చిత్ర బృందం ఒక అద్భుతమైన స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ పాన్-ఇండియన్ ప్రాజెక్ట్‌లో మోహన్‌లాల్ కిరాత అనే దైవిక శక్తితో ముడిపడిన పాత్రలో నటిస్తున్నారు. గ్లింప్స్‌లో ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, నటన అభిమానులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక కన్నప్ప విషయానికొస్తే.. విష్ణు మంచు హీరోగా నటించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతీ ముకుందన్ హీరోయిన్‌గా నటించారు. మోహన్‌బాబు, ఆర్.శరత్‌కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం ఇతర కీలక పాత్రలు పోషించారు.ఆవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది.

# నుదుట సింధూరం ఎరుపు రంగు చీరలో అదితి..

## కేన్స్‌లో మెరిసిన భారతీయ అందం!



ఫ్రాన్స్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత 77వ కేన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో ప్రపంచ నటీనటులు తమ స్టైల్‌తో ఆకట్టుకుంటుండగా, భారతీయ నటీమణులు తమ సంప్రదాయ దుస్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్‌తో పాటు పలువురు నటిమణులు ఈ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలువగా.. తాజాగా బాలీవుడ్ నటి అదితి రావు హైదరి తన ట్రెడిషనల్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. కేన్స్ రెడ్ కార్పెట్‌పై అదితి రావు హైదరి ఎరుపు రంగు డిజైనర్ చీరలో కనిపించి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ చీరకు తగ్గట్టుగా ఆమె నుదుట సింధూరం ధరించి, సంప్రదాయ భారతీయ వధువులా మెరిసిపోయారు. గోల్డెన్ బ్లౌజ్, నామమాత్రపు ఆభరణాలతో ఆమె లుక్ మరింత ప్రత్యేకంగా నిలిచింది. అదితి ఎంపిక చేసుకున్న ఈ చీర ఆమెకు చక్కగా సెట్ అయ్యింది. ఇక అదితి లుక్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. ఎరుపు రంగు చీర, నుదుట సింధూరంతో అదితి అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందని ప్రశంసిస్తున్నారు. ఆమె ఈ లుక్‌లో భారతీయ సంస్కృతిని కేన్స్ వేదికపై గొప్పగా చాటి చెప్పారని అభిమానులు కొనియాడుతున్నారు. కేన్స్ రెడ్ కార్పెట్‌పై అదితి ప్రదర్శించిన ఈ సంప్రదాయ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## టాలెంట్ ఉన్న యువతకు దిల్ రాజు బంపర్ ఆఫర్!

తెలుగు సినీ పరిశ్రమలో, యావత్ భారతీయ సినీ రంగంలో దిల్ రాజు పేరుకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన మొదటి సినిమా పేరును ఇంటిపేరుగా మార్చుకున్న ఈ నిర్మాత, టాలెంట్‌ను గుర్తించడంలో దిట్ట. ఎంతోమంది హీరోలు, నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్లను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసిన దిల్ రాజు, ఇప్పుడు మరో ముందడుగు వేశారు. తెలుగు సినీ పరిశ్రమకు మరింత టాలెంట్‌ను అందించే ప్రయత్నంలో భాగంగా, ఆయన కొత్త ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేశారు. కొత్త ప్రతిభను సినీ పరిశ్రమకు పరిచయం చేయాలనే లక్ష్యంతో దిల్ రాజు తాజాగా దిల్ రాజు డ్రీమ్స్ అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ను రూపొందించారు. తన కెరీర్ మొదలు నుంచి ఫ్రెష్ కంటెంట్, కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించిన దిల్ రాజు, ఇప్పుడు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా యువ ప్రతిభావంతులకు అద్భుతమైన అవకాశాలు కల్పించనున్నారు. జూన్ నెల నుంచీ "దిల్ రాజు డ్రీమ్స్" ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో భాగం కావాలనుకునేవారు https://dilrajudreams.com/ లింక్‌పై క్లిక్ చేసి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపాడు. వివరాలు నమోదు చేసుకున్న తర్వాత, దిల్ రాజు డ్రీమ్స్ బృందం స్వయంగా వారిని సంప్రదిస్తుంది. జూన్‌లో ఈ పోర్టల్ పూర్తిగా సిద్ధమైన తర్వాత, యువ ప్రతిభావంతులు తమ ఆలోచనలను ఈ బృందానికి నేరుగా తెలియజేయవచ్చు. సరైన ప్లాట్‌ఫామ్ దొరకక, సినీ పరిశ్రమలో పరిచయాలు లేక, ఎవరిని ఎలా సంప్రదించాలో తెలియక ఎంతోమంది టాలెంట్ ఉన్నవారు ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారందరికీ ఇది నిజంగా ఒక గోల్డెన్ ఛాన్స్. టాలెంట్ ఉన్నవారు తమను తాము నిరూపించుకోవడానికి దిల్ రాజు స్థాపించినదే ఈ "దిల్ రాజు డ్రీమ్స్.

## తెలుగు సినిమా కోసం 'కాంప్రమైజ్' అవ్వమని చెప్పారు

ఇటీవల కాలంలో సినిమా పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ అనే అంశం చాలా హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై సినీ తారలు ఇప్పుడిప్పుడే బహిరంగంగా మాట్లాడుతున్నారు. తమకు ఎదురైన ఛేదు అనుభవాలను పంచుకుంటూ.. వాటిని ఎలా అధిగమించాలో కొత్తతరం నటీనటులకు సలహాలు ఇస్తున్నారు. తాజాగా బాలీవుడ్ హీరోయిన్ సయామీ ఖేర్ కూడా క్యాస్టింగ్ కౌచ్‌పై స్పందించారు. తన కెరీర్ ఆరంభంలో ఓ తెలుగు సినిమా అవకాశం కోసం 'సర్దుకుపోవాలని' అడిగారని, దానికి ఆమె నో చెప్పి.. ఆ సినిమాను వదిలేశానని చెప్పారు. తాజాగా సయామీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు ఇప్పటి వరకు వచ్చిన ఆఫర్ల విషయంలో చాలా హ్యాపీగా ఉన్నాను. మంచి సినిమాల్లో నటించే అవకాశం రావడం నా అదృష్టం. అయితే నా కెరీర్ ఆరంభంలో మాత్రం నాకొక ఛేదు అనుభవం ఎదురైంది. నాకు 19-20 ఏళ్ల వయసులో ఓ తెలుగు సినిమా ఆఫర్ వచ్చింది. ఒక లేడీ ఏజెంట్ నన్ను పిలిచి సినిమా చాన్స్‌ల కోసం 'సర్దుకుపోవాలి' అని చెప్పారు. నేను ఆమెను టెస్ట్ చేయడానికి ప్రయత్నించాను. ఆమె మాటలు అర్థం కానట్లుగా నటించాను. కానీ ఆమె పదే పదే అదే విషయం ప్రస్తావించడంతో 'క్షమించండి, నేను అలాంటి పనులకు దూరంగా ఉంటాను. నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ దాటలేను' అని సున్నితంగా తిరస్కరించాను. అయితే ఆ సమయంలో ఈ విషయాన్ని బయట పెట్టేంత ధైర్యం నాకు లేదు. అందుకే ఆ సినిమాను వదిలేసి నా పని నేను చేసుకుంటూ వెళ్లాను. నా కెరీర్‌లో ఒక్కసారి మాత్రమే 'కమిట్‌మెంట్' లాంటి ఛేదు ఘటన ఎదురైంది' అని సయామీ చెప్పుకొచ్చింది. సయామీ ఖేర్ కెరీర్ విషయానికొస్తే.. 2015లో 'రేయ్' అనే తెలుగు సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయింది. ఆ తర్వాత రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తీసిన 'మిర్జ్యా' చిత్రంతో సయామి బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.'చోక్డ్' 'ఘూమర్' వంటి చిత్రాలతో పాటు 'స్పెషల్ ఆప్స్', 'ఫాదూ' వంటి వెబ్ సిరీస్‌లు ఆమెకు మంచి గుర్తింపుని తెచ్చిపెట్టాయి. 2021లో అక్కినేని నాగార్జునతో కలిసి నటించిన 'వైల్డ్ డాగ్' మూవీలో సయామీ కీలక పాత్ర పోషించారు. ఇటీవల రిలీజైన'జాట్' సినిమాలో ఎస్పై పాత్రలో కనిపించారు. ప్రస్తుతం తెలుగు, హిందీ చిత్రాల్లో నటిస్తున్నారు.



# విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్దన్'లో కీర్తి సురేష్?



"మహానటి" చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్, తన పాత్రల ఎంపికలో కొత్త ధోరణిని అనుసరిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి, ఇప్పుడు తన "వెర్షన్ 2.0?ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ మార్పుకు కారణం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్'. తాజా సమాచారం ప్రకారం, రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతోంది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ, పూర్తిస్థాయి లిప్ లాక్ లేదు. అయితే, 'రౌడీ జనార్దన్'లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. కీర్తి సురేష్ తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడదు. బాలీవుడ్‌లో 'బేబీ జాన్'తో అడుగుపెట్టినప్పటికీ, ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించలేదు. అయితే, ఆమెకు అక్కడ కూడా అవకాశాలు వస్తూనే ఉన్నాయి. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు తెలుస్తుంది. ఇక రౌడీ జనార్దన్ సినిమా విషయానికి వస్తే.. ఇది ఒక మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. విజయ్ దేవరకొండకు 'రౌడీ' ఇమేజ్ ఉండటంతో, ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా సరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమా గోదావరి జిల్లాల నేపథ్యంలో, స్థానిక రాజకీయాల చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ప్రీ-ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుందని సమాచారం.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,